అనుదినం.. జనస్వరం
నిజామాబాద్-కామారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
08 పేజీలు
ఆదివారం 02 జూన్ 2024
www.navatelangana.com



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని
నవతెలంగాణ ప్రత్యేక సంచిక

కార్యాలయాలకు విద్యుత్‌కాంతులు

అవతరణ దినోత్సవానికి ముస్తాబు

పూలతో అమరవీరుల స్థూపం ముస్తాబు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిజామాబాద్, కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలను (కలెక్టరేట్‌లను) అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. నిజామాబాద్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఐ.డీ.ఓ.సీలో నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. కలెక్టర్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

పోరు గడ్డమీద దశాబ్ది ఉత్సవం

- రాష్ట్ర ఆవిర్భావానికి పదేండ్లు పూర్తి
- ఎన్నో పోరాటాలు, త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రం
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం
- భారీ ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- పార్టీలకు అతీతంగా వేడుకలకు ఆహ్వానం
- అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక ఆహ్వానాలు
- వేడుకలకు ముస్తాబైన జిల్లా కలెక్టరేట్లు



నవతెలంగాణ-నిజామాబాద్

ఎన్నో ఏండ్ల వీరోచిత పోరాటం. ఎన్నో త్యాగాల అమర్వతం. దశాబ్దాలుగా పడి లేచిన కేరటం.. అటు పోట్లు ఎన్ని ఎదురైనా ముందుకే సాగిన ఉద్యమం. సకల జనులు ఏకమై సాధించిన రాష్ట్రం. నేడు పదేండ్ల సంబురం నిర్వహించుకునేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నేటి తో పదేండ్లు. పదేండ్ల రాష్ట్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సకల జనులు సంసిద్ధం అయ్యారు. ఉమ్మడి పాలకుల కుట్రలు, నిర్బంధాలను ఎదురించి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం.. విజయవంతంగా పది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదకొండ యేటలోకి అడుగిడుతోంది. కాగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఇందూరు గడ్డ పోరుగడ్డగా మారి పముఖ పాత్ర పోషించింది. 'ఓ నిజాము పిశాచమా ! కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగెలను త్రెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అన్న దాశరథి మాటల ప్రేరణతో నిజామాబాద్ గడ్డపై ఉద్యమం జోరందుకుంది. సమైక్య పాలనలో జరుగుతున్న అన్యాయాలను సహించిన సమాజం.. ఇకపై మా పాలన మాకేనంటూ ఉద్యమం చేపట్టారు. మిగతా 4లో..

బాన్సువాడ.. అభివృద్ధి

- దేశానికే ఆదర్శం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు
- విద్యారంగానికి పెద్దపీట
- బాన్సువాడ జిల్లా కేంద్రం ఏర్పాటుపై ఆశ



బాన్సువాడ ముఖచిత్రం



బాన్సువాడ మాతాశిశు రక్షణ కేంద్రం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

సమైక్య పాలనలో బానిసవాడగా ఉన్న బాన్సువాడను అప్పటి సీఎం కేసీఆర్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతో బాన్సువాడ అభివృద్ధి మేడగా మారింది. అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం, వైద్యంలో రాష్ట్రంలోనే ఐదోస్థానంలో నిలబెట్టారు. రైతు బాంధాగారంగా, ఎడ్యుకేషన్ హబ్‌గా, డబుల్ బెడ్ రూం ఇండ్లకు రాష్ట్రంలోనే కేరాఫ్‌గా మారింది. వీటితోపాటు సాగు, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యే పోచారాన్ని లక్ష్మీ పుత్రుడిగా భావించే అప్పటి సీఎం కేసీఆర్.. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి అడిగినన్ని నిధులు ఇచ్చారు. దీంతో తొమ్మిదేండ్లలోనే రూ.12 వేల కోట్లతో నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చేశారని బాన్సువాడ నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

దేశానికే ఆదర్శం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు..

సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు పేదవాడికి ఇల్లు కావాలంటే చెప్పులు అరిగేలా తిరిగే పరిస్థితి ఉండేది. నేడు దేశంలోనే ఎక్కడా లేని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో పేదలకు 11వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించారు. గృహ సముదాయాలకు మిషన్ భగీరథ ద్వారా శుద్ధజలం, కరెంటు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు.

సాగునీటికి రంగానికి పెద్దపీట..

నియోజకవర్గంలో రూ.300 కోట్లతో చెరువులను పునరుద్దరించారు. రూ.150 కోట్లతో నిజాంసాగర్ కాలువలను ఆధునీకరించారు. రూ.106 కోట్లతో చందూర్, చింతకుంట ఎత్తిపోతలతోపాటు రూ.200 కోట్లతో సిద్దాపూర్ జలాశయం నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. మంజీరాపై రూ.175 కోట్లతో చెక్ డ్యాములు, మరో రూ.150 కోట్లతో కొత్తగా ఎత్తిపోతల నిర్మాణం చేపట్టారు.

విద్యా రంగానికి పెద్దపీట..

సమైక్య రాష్ట్రంలో కనీసం ఇంటర్ కాలేజ్ కావాలంటూ గెలుపొందిన పాలక నేతలు అసెంబ్లీ చుట్టూ తిరిగిన కనీసం ఇంటర్ కాలేజ్ గురుకుల పాఠశాలలు మంజూరు చేయలేని ఆనాటి ప్రభుత్వాలు నేడు బాన్సువాడ నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లాలోని ఆదర్శంగా అతిపెద్ద నర్సింగ్ కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ 31 వివిధ గురుకుల పాఠశాలలు ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే విద్యారంగానికి పెద్దపీట వేశారు. ఇక్కడి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గంలో సుమారు 31 గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు, రెసిడెన్సియల్ పాఠశాలను నెలకొల్పారు.

నగరాలకు ధీటుగా బాన్సువాడ..

బాన్సువాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ బాన్సువాడ పట్టణం జిల్లా కేంద్రం ఏర్పడుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన ఇక్కడ ప్రజలకు కొంతే నిరాశ మిగిలినప్పటికీ నగరానికి ధీటుగా బాన్సువాడ పట్టణం అభివృద్ధి చెందుతుందని ఇక్కడి ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ పట్టణాన్ని నగరాలకు దీటుగా అభివృద్ధి చేశారు. రూ.40 కోట్లతో ప్రధాన రహదారి, రూ.3 కోట్లతో మున్సిపల్ భవనం, రూ.కోటి యాభై లక్షలతో అంబేద్కర్ భవనం, రూ.కోటీ యాబై లక్షలతో రెవెన్యూ కార్యాలయాలు, రూ. రెండు కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ మినీస్టేడియం, రూ.4కోట్లతో మల్టీజనరేషన్ పార్కు, చిల్డ్రన్స్ పార్కు, రూ. రెండు కోట్లతో సమీకృత మార్కెట్‌ను నిర్మించారు. రూ.7 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మించారు.

ఉచిత కరెంటుకు 170 కోట్లు..

బాన్సువాడ మండలంలో రూ.90 కోట్లతో 225కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించారు. 43వేల మంది రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఉండగా, ఉచిత కరెంటు కోసం ఏటా రూ.170 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రూ.150 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేశారు. మిషన్ భగీరథ పథకానికి రూ.2000 కోట్లు ఖర్చు చేసి 60,797 గృహాలకు తాగునీరు అందిస్తున్నారు.

సంక్షేమమే ధ్యేయంగా..

ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా నియోజకవర్గంలో 15 వేల మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం అందించారు. బాలింతలకు రూ.120 కోట్లు కేటాయించారు. మత్స్యకారులకు రూ.100 కోట్లతో చేప పిల్లలను పంపిణీ చేశారు. రూ.300 కోట్లతో గొల్ల కుర్మలకు రాయితీపై జీవాలను అందించారు. రైతుబంధు పథకం ద్వారా అన్నదాతకు రూ.600 కోట్ల పంట పెట్టుబడి సాయం అందించారు.

శరవేగంగా 'అమ్మ ఆదర్శ పాఠశాల పనులు'



భిక్కనూర్ : పనులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



రెంజల్ : పనులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్/రెంజల్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో అమ్మ ఆదర్శ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను పాఠశాల ఉపాధ్యాయులు సుభాన్‌రెడ్డి పరిశీలించారు. పనులలో నాణ్యత పాటించి పాఠశాల ప్రారంభమయ్యే వరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘం అధ్యక్షురాలు, గ్రామస్తులు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన

రెంజల్ : మండలంలోని దూపల్లి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన పనులు శనివారం ఆయన పరిశీలించారు. పాఠశాలల్లో ప్రారంభమయ్యే లోపు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రమణ, ఈసీ శరత్ చంద్ర, పిఆర్‌టియు మండల అధ్యక్షులు సోమ లింగంగౌడ్, ఉపాధ్యాయురాలు పి.వెంకటలక్ష్మి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ బాబన్న తదితరులు పాల్గొన్నారు.

యూ...
సరైన సమయ...

- డీపీఎం రవీందర్

నవతెలంగాణ-సదాశివనగర్

విద్యార్థులకు యూనిఫామ్‌లను ... సమయంలో అందించాలని డీపీఎం రవీ... అన్నారు. మండలంలోని అడ్లూర్ ఎల్... గ్రామం లోని పాఠశాల యూనిఫామ్ స్టి... కేంద్రాన్ని డీపీఎం రవీందర్ శని...



మహిళా శక్తి కుట్టు కేంద్రం వద్ద మాటా...

ఆహ్లాదం @ అరణ్య అర్బన్ పార్క్

- జాతీయ రహదారి పక్కనే
- సువిశాలమైన ప్రాంతంలో ఏర్పాటు



నవతెలంగాణ-మాక్లూర్

నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంత ప్రజలకు సెలవుల్లో కుటుంబంతో, తమ చిన్నారులతో గడపడానికి 63వ జాతీయ రహదారిపై అరణ్య అర్బన్ పార్క్ ఏర్పాటుచేశారు. ఇది మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్, మామిడిపల్లి గ్రామాల సరి హద్దుల్లో గల అటవీశాఖ భూమిలో సుమారు 400 ఎకరాలు, 5 కిలోమీటర్ల పొడవుగల విస్తీర్ణం పార్కు ఏర్పాటుచేశారు.

రహదారికి ఆనుకుని..

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలోనే జిల్లా అరణ్య అర్బన్ పార్క్ ఉంది. అటు ఆర్మూర్, ఇటు నిజామాబాద్ రహదారిపై అందు బాటులో ఉంది. వేసవిలో ప్రజలు పార్కులో ఆనందంగా గడపడానికి వచ్ టవర్, గార్డెన్, చిల్డ్రన్ పార్క్, తాగు నీరు, ఓపెన్ గ్లాస్ రూం, ఓపెన్ జిమ్, సుమారు 20 కెమెరాలు అమర్చారు. సఫారీ, సైక్లింగ్ కూడా కొద్ది రోజుల్లో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

అందుబాటులోనే ఎంట్రీ ఫీజు...

సువిశాలమైన పార్క్ ను ఏర్పాటు చేసిన సందర్శకులకు ఎంట్రీ ఫీజు పెద్దలకు రూ. 20, పిల్లలకు రూ. 10 చొప్పున వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా ఫొటో షూట్ రూ. 1000, నెలపాస్ రూ. 1500, వాకర్స్ నెలపాస్ 300, అర్థ సంవత్సరం రూ. 1200, సంవత్సరం రూ. 2000, లైఫ్ టైం పాస్ రూ. 10000 చొప్పున ఏర్పాటు చేశారు. అరణ్య అర్బన్ పార్క్ అందుబాటులో ఉందని పర్యాటకులు సందర్శించ వచ్చని అధికారులు సూచిస్తున్నారు.

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులదే ముఖ్య పాత్ర

నవతెలంగాణ-నిజామాబాద్



తెలంగాణ ఉద్యమం మలిదశ వరకు విద్యార్థులు ముఖ్య పాత్ర పోశించి ఉద్యమానికి ముందు వరుసలో నిల్చొని అమరులయ్యారు. మన రాష్ట్రం మన పాలన వస్తేనే బతుకులు బాగుపడతాయని ఆశపడిన మేధావులు, విద్యార్థులు, కవులు, కళాకారులు పర పాలనలో జరిగిన అవమానం, అన్యాయం, దోపిడీనంత ఆకలింపు చేసుకొని అక్షరాలను పాటలుగా పేర్చారు.ఉస్మానియా గడ్డమీద ఉప్పెనై పొంగి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించి అగ్నిజ్వాలలు రాజేసి సమాజ హదయాలను కదిలించారు. పసిపిల్లల నుండి పండు ముసలిదాకా ఊరు వాడ ఏకం చేసి గల్లి నుండి ఢిల్లీ దాకా ఉద్యమం ఉవ్వెత్తున ఉర్కలేస్తున్నప్పుడు. అరదినం దీక్షతో నిమ్మరసాలతో నీరుగార్చే కుట్రతో ఆగం చేస్తే. విద్యార్థులు చదువును పక్కనబెట్టి అట్టుడికే కోపంతో ఉద్యమాన్ని భుజస్కందాల మీద వేసుకొని రాష్ట్రాన్ని రణరంగంగా మార్చి ఎదురొడ్డి నిలిచి లాఠీలకు, తూటాలకు అక్రమ కేసులకు బెదరకుండా చెరసాలలతో చెలిమి చేసిరి. మీ రెచ్చగొట్టే ప్రసంఘాలతో తన ఊపిరివదిలి ఉద్యమానికి ఊపిరి పోస్తే ఉగ్రరూపాన్ని దాల్చి ఉద్భవించింది తెలంగాణ స్వరాష్ట్రం. త్యాగాలు మావి.. భోగాలు మీవై రాష్ట్రాన్ని బంధీపోటు దొంగలలాగా దోసి అప్పుల కుప్పగా మార్చిన ఘనత పాలకులది . అన్నివిధాలుగా విధ్వంసమై ఆగమైన తెలంగాణను చూసి అసువులు బాసిన అమరుల జ్ఞాపకాలు మదిలో మెదులుతూ.. పదిలమైన మనస్సుతో పదునైన ఆలోచనలతో అణువణువూ ఒడిసిపట్టి అణచివేతకు చెక్ పెట్టి దొర గడిలు బద్ధలుకొట్టి ప్రభుత్వాన్ని గద్దెదించి తెలంగాణలో నెలకొల్పిన బానిససంకెళ్లకు విముక్తి చేస్తిమి. విద్యార్థి అంటే విద్యను అభ్యసించే వాడు మాత్రమే కాదు సుమా... లాడాయి చెసి ఉద్యమానికి ఊపిరి పోసి ప్రశ్నిస్తూ.. ప్రభుత్వాన్ని పడగొట్టడం తెలుసు... పాలించడం కూడా తెలుసు అని మర్చిపోకండి. నేడు జరిగే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు అందరిని ఆహ్వానించడం రాష్ట్ర గీతాన్ని గుర్తించడం ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం.

పరశురాం యాదవ్ చెవుల
(రాష్ట్ర అధ్యక్షులు బిసి విద్యార్థి సంఘం, అద్వకేట్)

జీజీహెచ్‌లో న్యూరో శస్త్ర చికిత్సలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జీజీహెచ్‌లో న్యూరో శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారులు తెలిపారు. రెండు నెలల క్రితం న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని, తెలంగాణలో హైదరాబాద్, వరంగల్ లో జరిగే న్యూరో శస్త్ర చికిత్సలను ఇప్పుడు నిజామాబాద్‌లో అందిస్తున్నామని తెలిపారు. న్యూరో శస్త్ర చికిత్సలను, డాక్టర్ వెంకట రమణారెడ్డి, డాక్టర్ మరియం శస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో న్యూరో శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. శస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రి లో సుమారు 3 నుండి 7 లక్షల రూపాయల ఖర్చు తో కూడుకున్న వైద్యాన్ని అందించామని అన్నారు.

మౌనికను అభినందించిన మంత్రి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన మౌనిక శ్రీలంకలో జరిగిన అండర్ 20 టెన్నిస్ బాల్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్లో గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ టోర్న మెంట్లో ఆరు దేశాలు పాల్గొ న్నాయి. కోచ్ లతీఫుద్దీన్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ సాధించిన మౌనికను మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి అభినందించి శాలువతో సన్మానించారు. నెక్స్ట్ సౌత్ కొరియాలో జరిగే టోర్న మెంట్ కోచింగ్ కోసం 50వేల నగదును సహాయం చేశారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ కంప్లీట్ చేశారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తోపాటు తదితరులున్నారు.



మౌనికను సన్మానిస్తున్న మంత్రి

జూన్-2 తెలంగాణ పండుగ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజలు ఆనందోత్స వాల మధ్య జరుపు కుంటారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చాలా ముఖ్యమైనది. తెలంగాణ స్వతంత్ర రాష్ట్రంగా ప్రకటించిన రోజు. తెలంగాణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం-2014లో భారత రాష్ట్రపతితో ఆమోదించబడింది. దీంతో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంగా నిర్ణయించ బడింది. తెలంగాణను స్వతంత్ర రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1 జూలై 2013న ఒక సంవత్సరం ముందు ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి చాలా ఏళ్ల నాటి చరిత్ర ఉంది. తెలుగు మాట్లాడే సమాజానికి ప్రత్యేక భాషాపరమైన ఆందోళనలను ఉటంకిస్తూ తెలంగాణ వాసులు 1952 నుంచి ప్రత్యేక రాష్ట్రం కోసం అడుగుతున్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంగా అవతరించింది.



జయ జయహే తెలంగాణ,
జననీ జయ కేతనం
తెలంగాణ-పదేళ్ళ పండుగ
మోత్కురి నవీన్ గౌడ్- కాంగ్రెస్ పార్టీ
ఇందల్ వాయి మండల అధ్యక్షులు

ప్రత్యేక ఉద్యమంలో జిల్లా ప్రజలది కీలకపాత్ర

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడేలా జిల్లా ప్రజలు పునాదులు వేశారు. ముఖ్యంగా జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల ప్రజలు ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచారు.. నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా...

రిలే దీక్షలు సైతం...

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున నడిచిన సమయంలో 2009 డిసెంబర్ 28 నుంచి 2014 ఫిబ్రవరి 23 వరకు సుదీర్ఘకాలం పాటు జిల్లా కేంద్రంలో రిలే దీక్షలు జరిగాయి. సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 1000 కార్లతో హైదరాబాద్ నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వరకు చేసిన ర్యాలీలో జిల్లా నాయకులు పాల్గొన్నారు. 2004లో కాంగ్రెస్ పొత్తుతో బరిలో దిగిన బీఆర్ఎస్ నుంచి ఆర్మూరులో శనివారం సంతోష్ రెడ్డి గెలుపొందారు.. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు విలక్షణ తీర్పునిచ్చారు

మోతె గడ్డతో ఉద్యమనేతకు బంధం

బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలంలోని మోతే గ్రామంతో ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మట్టి ముడుపు బంధం ఉన్నది. ఉద్యమ కాలంలో బీఆర్ఎస్ వెంటే ఉంటామని గ్రామస్తులు 2001 సంవత్సరం మే 5న ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.. గ్రామస్తుల అభిమానాన్ని గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మోతే కు వచ్చి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమానికి మోతే గ్రామం దిక్సూచిలా నిలిచిందని అభినందించి మోతే మట్టిని ముడుపు కట్టి తన వెంట తీసుకువెళ్లి స్వరాష్ట్రాన్ని సాధించి తిరిగి మోతే గడ్డ పైన ముడుపు విప్పుతానని ప్రకటించారు. రాష్ట్రం వచ్చిన తర్వాత 2014 మార్చి 28న మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తండ్రి అప్పటి బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు కీర్తిశేషులు వేముల సురేందర్ రెడ్డి తదితరులతో వచ్చి ముడుపు విప్పారు.

2012లో గులాబీమయమైన ఆర్మూర్..

ఉమ్మడి పది జిల్లాల నుండి భారీ ఎత్తున ప్రజాప్రతినిధులతో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా 2012 లో పట్టణం గులాబీమమైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగం అందరిని ఆకర్షించింది. కాగా డివిజన్ కేంద్రంలోని పలు కార్యాలయాలు నేటి జెండా కార్యక్రమానికి ముస్తాబయ్యాయి.

ప్రత్యేక రాష్ట్రంలో....

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి నేటికి 10 సంవత్సరాలు పూర్తయ్యాయి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.



గటాడి రమేష్, అసిస్టెంట్ డిపో క్లర్క్-ఆర్మూర్

పోరు గడ్డమీద దశాబ్ది ఉత్సవం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యేదాక పోరు వీడలేదు. సకల జనుల సమరంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2014 జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసింది. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. రెండో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్నారు. కాగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతుండటంతో వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిరాడంబరంగా ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి నేటికి పదేండ్లు గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు సర్వ సిద్ధం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ప్రభుత్వంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనుంది. గత తొమ్మిదేండ్లకు భిన్నంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమ కాలంలో రాష్ట్రంలో ఏర్పాటు కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు ఈ వేడుకల్లో ప్రాధాన్యత ఇవ్వనుంది.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ఇప్పటికే సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పూల మొక్కలతో ఆలంకరించారు. ఈ వేడుకల్లో పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను అందరినీ ఈ వేదికపైకి అహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొమ్మిదేండ్ల కాలంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో అహ్వానం అందని ఉద్యమకారుల లిస్టును సేకరించి ఈ వేడుకలకు ప్రత్యేక అహ్వానం పంపినట్టు తెలుస్తోంది.


సకల జనుల సముహంగా దశాబ్ధి ఉత్సవాలు

తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశలలో పాల్గొని రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అమరులైన అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు వారిని ప్రభుత్వం సత్కరించి సన్మానం చేయనుంది. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు అన్ని పార్టీల నాయకులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులను సైతం ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అమరుల త్యాగలు ఫలిచే విధంగా ప్రణాళికలు ఊతం

ప్రత్యేక తెలంగాణ సిద్ధించి పదేండ్లు గడుస్తున్నప్పటికీ... తెలంగాణ ఉద్యమ నినాదం.. ఆశయం నేరవేరలేదనేది తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, యువకుల ఆవేదన. తెలంగాణ ఉద్యమకారులు బలిదానాలను అరికట్టేందుకు.. తెలంగాణ బిడ్డలను రక్షించుకోవడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను పక్కనపెట్టి ప్రత్యేక తెలంగాణ పార్లమెంట్‌లో బిల్లు పెట్టి పాస్ చేసింది. అయితే రాష్ట్రంలో పదేండ్ల తరువాత కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భంగా ' తెలంగాణ ఉద్యమ నినాదం' ను సార్థకత ఉంటుందని సకల జనులు సంబుర పడుతున్నారు. ఇదే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా నిరుద్యోగ సమస్యలు పరిష్కారించేందుకు ముందస్తు ప్రణాళికలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. సాగు నీటి ప్రాజెక్టుల త్వరితగతిన పూర్తి చేసి.. సాగు నీటి కోసం నిరీక్షిస్తున్న రైతులకు సాగు నీరు అందించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రంలో ఇంకా అనేక విషయాల్లో రాష్ట్రం సుస్థిర అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని తెలంగాణ ప్రజానీకం ఆశిస్తోంది.





















అమ్మ ఒడిలా.. బడి



- ప్రభుత్వ స్కూళ్ల ఆధునీకీకరణ
- ప్రభుత్వ స్కూళ్ల బలోపేతమే లక్ష్యంగా చర్యలు
- సౌకర్యాలు, సదుపాయాలు కల్పన
- గతంలో మన ఊరు మన బడి పేరిట పనులు
- తాజాగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో వేగంగా కొనసాగుతున్న పనులు

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రత్యేక రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. గత ప్రభుత్వం హయాంలో మన ఊరు మన బడి పేరిట పలు స్కూళ్లను ఎంచుకొని కార్పోరేట్ హంగులతో తీర్చిదిద్దారు. కాగా తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లల్లో సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు పెద్దపీట వేసింది. దీంట్లో భాగంగా మేజర్, మైనర్ మరమ్మతులతో పాటు తాగునీటి సదుపాయం కల్పించడం, మరుగుదొడ్లు నిర్మించి నీటి వసతి కల్పించడంతో పాటు విద్యుద్దీకరణ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కొనసాగుతున్న తరుణంలో పనులు వేగంగా చేప డుతున్నారు. స్కూళ్లు పున:ప్రారంభించేలోగా పను లు చేపట్టాలని లక్ష్యంగా పనులు కొనసాగు తున్నాయి.

గత ప్రభుత్వం మన ఊరు మనబడి పేరిట ప్రభుత్వ పాఠశాలలో 12 రకాల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది. ఇందుకు మండలంలో తొలి విడత 25శాతం పాఠశాలలను ఎంపిక చేశారు. నాలుగేళ్లలో అన్ని బడులలోను సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని భావించింది. తొలి విడత ఎంపికైన బడుల్లో కొన్ని చోట్ల పనులు పూర్తికాగా.. పలుచోట్ల వివిధ కారణాలతో నిలిచిపోయాయి. కాగా తాజాగా ప్రభుత్వం మారడంతో రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరడంతో సర్కార్ బడులపై దృష్టిసారించింది. అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట బడులను ఆధునికరించి వివిధ రకాల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది.

ప్రతిస్కూల్‌కు 2 లక్షల నిధులు వెచ్చించనుంది. దీంట్లో భాగంగా ముందస్తుగా 25 శాతం ముందస్తుగా విడుదల చేసింది. ప్రభుత్వం ప్రస్తుతం ఆయ పాఠశాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కూడిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసింది. ఈ సంఘాల్లో ఒకరిని కమిటీ చైర్మన్‌గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు కన్వీనర్‌గా వ్యవహరి స్తున్నారు. వీరి పేరిట జాయింట్ అకౌంట్ తెరిచి నిధులు జామ చేయనున్నారు. తాజాగా చేపట్టనున్న పనులను ఈ కమిటీల ద్వారానే నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మండలంలో మొత్తం 46 పాఠశాలలు ఉండగా 44 పాఠశాలలకు పనులు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

నిజాంసాగర్ మండలంలోని రెండు స్కూళ్లల్లో కొనసాగుతున్న పనులను నవతెలంగాణ స్వయంగా పరిశీలించింది. నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్లోరింగ్ సరిగా లేకపోవడంతో బండలు వేస్తున్నారు. అదే విధంగా మేజర్, మైనర్ రిపేర్‌లు చేపడుతున్నారు. అదే విధంగా నర్వలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. విద్యుద్దీకరణ పనులు చేపడుతున్నారు.

ప్రస్తుతం తాగునీరు, మేజర్ మైనర్ రిపేర్లు, టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులతో పాటు ప్రత్యేకంగా టాయిలెట్స్ ఇలా వివిధ రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నారు.

వేగంగా పనులు

ఏఈ పంచాయతీ రాజ్ శాఖ అధికారి సురేష్ నిజాంసాగర్

కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సర్కార్ బడుల్లో వివిధ రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే పనులు ప్రారంభమై వేగవంతంగా జరుగుతున్నాయి. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో నిర్దేశిత గడువులోపు పనులు పూర్తిచేసి విద్యార్థులకు మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకొస్తాం. కొన్ని గ్రామాలలో వర్కర్లు దొరకకపోవడం వల్ల కొంచెం ఆలస్యం అయ్యింది. సమన్వయం చేసుకొని జూన్ 10 లోపు పనులను పూర్తి చేస్తాం.

పనులను నాణ్యతతో పూర్తి చేయించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు వీలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను నాణ్యతతో పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం సందర్శించి పనులను పరిశీలించారు. తరగతి గదులు, కిచెన్ షెడ్, నీటి సంపు తదితర చోట్ల కొనసాగుతున్న పనులను తనిఖీ చేసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని పాఠశాలలను సందర్శిస్తూ, పనుల తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ను ఆదేశించారు. పాఠశాలలు తెరుచుకునే సమయం నాటికి అన్ని పనులు పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించాలని, పనులకు ఆటంకాలు ఏర్పడకుండా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో నీటివసతి, టాయిలెట్స్ తప్పనిసరి ఉండాలని, బడి ఆవరణను శుభ్రం చేయించాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.


నిజామాబాద్ సిటీ: పనులను పరిశీలిస్తున్న కలెక్టర్


ఆర్మూర్‌లో...

అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన

ఆర్మూర్ : పట్టణంలో పలు పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలని, నాణ్యతతో కూడిన పనులు చేయాలని కాంట్రాక్టర్లకు స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ రఘు పాల్గొన్నారు

నేడు హరిదా రచయితల ఆధ్వర్యంలో
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ- భీంగల్ రూరల్

ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అవతరించి దశాబ్ద కాలం అవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హరిదా రచయితల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్ని జూన్-2 ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రముఖ కవి, కార్యక్రమ సమన్వయకర్త, కంకణాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మొదట తెలంగాణ ఉద్యమకారుడు మోరేశ్వర్ భాస్కర్ ను సన్మానిస్తామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ మద్దుకూరి సాయిబాబు వ్రాసిన "అనుపమానం అన్నదానం" కథను ఆవిష్కరిస్తారని తెలిపారు. తదనంతరం మంచి కవిత్వం - 4 శీర్షికన కవి సమ్మేళనం ఉంటుందని, కవి సమ్మేళనం లో కవితా పఠనం చేసిన కవులను, కవయిత్రులను సత్కరిస్తారని పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కవయిత్రులు అధిక మొత్తంలో పాల్గొనాలని సూచించారు.

న్యాయవాదులు
వృత్తి పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్‌లలో న్యాయవాదులుగా కొనసాగుతున్న వారు తమ న్యాయవాద వృత్తిని పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు. గత ఏప్రిల్ నెలలో బార్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయం మేరకు ప్రతి న్యాయవాది విధిగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టిస్ పామ్‌ను ఆగస్టు 31, 2024 వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో గల తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో దాఖలు చేయాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ అనుసారం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు పామ్ ఎ. కాలమ్ 1.2.3 పూర్తి చేయాలని పేర్కొన్నారు. పామ్‌కు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్రోల్ సర్టిఫికెట్, సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ లేదా బార్ కౌన్సిల్ జారీచేసిన న్యాయవాది గుర్తింపు కార్డు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, టిఎస్ సి.ఒ. పి వేరిఫికేషన్ ఫండ్ పేరున 500 రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యేవిధంగా లేదా హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు నగదు చెల్లించవచ్చని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సంబంధిత కోర్టులలో న్యాయవాదిగా వృత్తిలో కొనసాగుతున్నట్లుగా వకాలత్ నామాలు, మెమో ఆఫ్ అప్పీయరన్స్, కోర్టుల కాజ్ లిస్ట్, జడ్జిమెంట్స్, ఆర్డర్స్ జత చేయాలని పేర్కొన్నారు. ఐదేళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నట్లు ధృవీకరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కు ఉన్న అధికారిక యంత్రాంగం పరిశీలించి తదుపరి న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ జారీకి వీలు అవుతుందని తెలియజేశారు. దరఖాస్తులలో సంబంధిత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించారు.

హాకీలో మెళకువలు నేర్చుకోవాలి

- జిల్లా ఓలంపిక్ సంఘం వైస్ ప్రెసిడెంట్ గాదరి సంజీవరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇందూర్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరెట్ మైదానం లో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సెపక్ తక్రా జిల్లా సెక్రెటరీ, జిల్లా ఒలంపిక్ సంఘం వైస్ ప్రెసిడెంట్ గాదారి సంజీవరెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పలు సూచనలు అందించి వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షకులు ఇచ్చే సూచనలతో ఆటలో మెలుకువలు నేర్చుకోవాలని, అలాగే క్రీడాస్ఫూర్తిని అలవార్చుకోవాలని, గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. అలాగే సీనియర్ క్రీడాకారులను అభినందించారు. జిల్లా మైదానంలో కోచ్‌లేకున్న సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి వారిని అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ హాకీ ప్లేయర్ చిన్న గంగాధర్, పీఈటి డాక్టర్ స్వామి కుమార్, జయవర్ధన్,దినేష్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ విద్యుత్ ఉద్యోగులు వీరే..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ కంపెనీ ఆఫీసు టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కే.వరుణ్ రెడ్డి కంపెనీ లెవల్లో ఉత్తమ పర్ఫామెన్స్ ఇంజనీర్స్ కు ప్రశంసలు అందజేయనున్నారు. నిజామాబాద్ కంపెనీ స్థాయిలో మూడవ స్థానంలో ఏస్ఈ ఆపరేషన్ రవీందర్ రాపల్లి, పట్టణ ప్రాంతంలో కంపెనీ స్థాయిలో సుభాష్ నగర్ ఏఈ గంగా శేఖర్, గ్రామీణ ప్రాంతంలో కోటగిరి ఏఈ నాయిని కృష్ణ ప్రథమ స్థానంలో నిలిచారు. పట్టణ ప్రాంతంలో ఉత్తమ సబ్ డివిజన్ కంపెనీ స్థాయిలో ఉత్తమ ఏడిఈ టౌన్ టు తోట రాజశేఖర్, నిజామాబాద్ రెండవ స్థానంలో, గ్రామీణ ప్రాంత సబ్ డివిజన్ కంపెనీ స్థాయిలో ఉత్తమ నవీపేట్ ఏడిఈ సుహాసిని నిలిచారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో వరంగల్ కంపెనీ ఆఫీసులో సిఎండి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులను ప్రశంసించనున్నారని తెలిపారు.

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్



జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ శనివారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవ సాయ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు నామమాత్రంగా ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. కావున అధికారులు రైతులను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాలు ఉన్న షాపులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం జీలుగు విత్తనాలను సరిపడా పంపిణీ చేయాలని కోరారు. రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

స్వరాష్ట్ర సాధనతోనే

కొత్త మండలాలకు ఊపిరి

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జిల్లాలో ఏర్పడిన పలు మండలాలు.. ప్రజలకు చేరువైన పాలన

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు పూర్తయిన కాలంలో స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాతనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మండలాలను, కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. దాంతో ప్రజలకు ప్రభుత్వ పాలన మరింత చేరువైనట్లు అయింది.

నిజామాబాద్ జిల్లాలో బోధన్ నియోజకవర్గంలోని సాలురా, కోటగిరి మండలంలోని పోతంగల్, ఆర్మూర్ మండలంలోని ఆలూర్, నందిపేట్ మండలంలోని డొంకేశ్వర్ ఈ మేజర్ గ్రామపంచాయతీలు మండలాలుగా రూపుదిద్దుకున్నాయి. నూతన మండలంలో తహసీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో ప్రజలకు భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు, ఏళ్ల తరబడి వివాదాలుగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించారు. దాంతో స్వరాష్ట్రంలోని సుదీర్ఘంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం చేయబడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే బోధన్ నియోజకవర్గంలో నూతన చెక్డ్యాంలు ఏర్పాటు చేయడంతో భూగర్భజలాలు పెరిగి రైతులు రెండు పంటలు పండించుకునే స్థాయికి ఎదిగారు. అలాగే గత చరిత్ర వైభవం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం తీరును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కళ్ళకు కట్టినట్లు అమరుల త్యాగాలను కళారూపాలలో ప్రదర్శించడంతో తెలంగాణ ఔనత్యం జిల్లా ప్రజలకు మరింత తెలిసి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన ఉద్యమంలో నిజామాబాద్ జిల్లా నుంచి ఎందరో భాగస్వామ్యం అయ్యారు.



బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండల తహసీల్దార్ కార్యాలయం

బోధన్ పట్టణంలో 1621 రోజు జరిగిన రిలే దీక్షలు చరిత్రలో నిలిచిపోయాయి. అలాగే బోధన్ పట్టణంలో అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి గుర్తుగా నిలిచిపోయాయి. నూతన మండలాల ఏర్పాటుతోపాటు తాండాలు, చిన్నచిన్న గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడడంతో ఆయా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామాలలో ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం ఏర్పడడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు జూన్ రెండు నాటికి పూర్తి కావడంతో ఆనాటి గుర్తులను నెమరు వేసుకుంటున్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు అవుతున్నారు.

సాగు భూమి 46,824.37 ఎకరాలు

- 13,110 మెట్రిక్ టన్నులు ఎరువులు..
- 87,643 క్వింటాళ్ల విత్తనాలకు ప్రతిపాదన
- మండల వ్యవసాయ అధికారి రాజు వెల్లడి

నవతెలంగాణ-మద్నూర్

ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల్లో కలిసి సాగు భూమి 46,824.37 ఎకరాలు ఉందని, వీటికి కావలసిన ఎరువులు 13,110 మెట్రిక్ టన్నులు, అదేవిధంగా కావలసిన విత్తనాలు వరి, పత్తి, సోయా, మినుము, పెసర, కంది తదితర పంటలకుగాను కావలసిన విత్తనాలు 87.643 క్వింటాళ్ల అవసరమున్నట్టు ఉమ్మడి మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. ఈ ఉమ్మడి మండలంలో వానాకాలం పంటసాగులో భాగంగా అత్యధికంగా సోయా పంట వేస్తారు. దాదాపు 30 వేల క్వింటాళ్ల వరకు విత్తనాలు అవసరం ఈ పంటతోపాటు వరి సాగు కూడా అత్యధికంగానే వేస్తారు. వానాకాలం పంట సాగులో వరి, పత్తి, సోయా, మినుము, పెసర, కంది ఈ పంటలు సాగు చేయడానికి ఎరువులు విత్తనాలు అవసరం.



మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి రాజు

మద్నూర్ ఉమ్మడి మండలం పరిధిలో మొత్తం 42 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం సాగు భూమి 46 వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు ఎకరాలు 37 గుంటలు సాగుతుందని తెలిపారు. రైతులకు యూరియా 4682 మెట్రిక్ టన్నులు అవసరమని, డిఎపి 2341 మెట్రిక్ టన్నులు, అలాగే ఎంఒపి 2341 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 3746 మెట్రిక్ టన్నులు అవసరమున్నట్టు ఆయన వివరించారు. వరి పంటలో రెండు రకాలుగా 1137 క్వింటాళ్లు, మరొకటి 8346 క్వింటాళ్లు, ఇక పత్తి 16, 751, సోయా 27,882, మినుము5,020 పెసర 4126, కంది 2191 ఈ విధంగా మద్నూర్ ఉమ్మడి మండల పరిధిలోని రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు ప్రతిపాదించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

చేపల పెంపకం ద్వారా ఆదాయం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్



కూలీలతో కలిసి గడ్డపార చేతబట్టి మట్టిని తవ్వుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

వ్యవసాయ క్షేత్రంలో పాంపాడ్లు నిర్మించుకోవడం ద్వారా అటు వ్యవసాయంతో పాటు ఇటు చేపల పెంపకం చేపట్టి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రైతులకు సూచించారు. శనివారం కామారెడ్డి మండలం ఉగ్రవాయిలో ఉపాధి హామీ కింద నిర్మిస్తున్న ఫార్మ్ పాంపాడ్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ సైతం గడ్డపార చేతబట్టి మట్టిని తవ్వుతూ అక్కడ ఉన్న కూలీలలకు ఉత్సాహం కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొర్రమీను చేపలకు మార్కెట్లో ఎంతో డిమాండ్ ఉందన్నారు. ఏడాదిలో మూడు సార్లు పాంపాడ్లో చేపపిల్లల పెంపకం చేపట్టవచ్చని, తద్వారా రైతులకు ఆదాయం సమకూరడంతో పాటు ఆ నీటిని వ్యవసాయ క్షేత్రానికి తరలించడం ద్వారా రసాయనిక ఎరువులు వేసే అవసరం కూడా ఉండదన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో పాంపాడ్ నిర్మించుకోవడానికి ముందుకువచ్చే ఆసక్తి గల సన్న, చిన్నకారు రైతులకు సబ్సిడీతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిఒ మలహరి, ఉపాధి కూలీలు ఉన్నారు.

చట్టాలపై పోలీసు అధికారులకు అవగాహన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో శనివారం మున్సిప్ కోర్టు ప్రభుత్వం న్యాయవాది వీరయ్య చట్టాలపై, సెక్షన్లపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, ఎస్ఐలు చేతన్ కుమార్ రెడ్డి, రాజు, ఏఎస్ఐ విజయలక్ష్మి, ఎక్సైజ్ సిఐ షాకీర్ హైమద్తో పాటు కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు.



అవగాహనా సదస్సులో పాల్గొన్న పోలీసులు

---

14 కొనుగోలు కేంద్రాల ద్వారా

1,580 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించాం

- అదనపు కలెక్టర్ చంద్ర మోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

శుక్రవారం 66 లారీలు సమకూర్చి 14 కొనుగోలు కేంద్రాల ద్వారా 1,580 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించామని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తెలిపారు. ప్రస్తుత యాసంగి కొనుగోళ్ళకు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు గత మార్చి 26న ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 327, ఐకెపి ద్వారా 23 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 336 కేంద్రాలలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మరో 14 కేంద్రాలలో కొనుగోళ్ల ప్రక్రియ సాగుతున్నదని ఆయన తెలిపారు. జిల్లాలో



ఇప్పటి వరకు 54,353 మంది రైతుల నుంచి 3,12,492 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. 98 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి 94 శాతం మేర అనగా 645 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేశామని చంద్ర మోహన్ తెలిపారు.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
ఎ. శ్రీనివాస్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ
గ్రామ అధ్యక్షులు
జి. వినోద్
కాంగ్రెస్ పార్టీ
గ్రామ ఉపాధ్యక్షులు
మద్ది సూర్యకాంత్ రెడ్డి
వీడీసీ అధ్యక్షులు,
కాంగ్రెస్ పార్టీ సీనియర్
నాయకులు
నాగర్తి రమేష్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ సీనియర్
నాయకులు
ఎన్. రమేష్‌రెడ్డి
శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ
కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్
సీనియర్ నాయకులు
గ్రా. రామేశ్వర్‌పల్లి, మం: భిక్కనూర్
జిల్లా : కామారెడ్డి


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.
కామారెడ్డి జిల్లా ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ఉద్యమకారులకు, ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు..
మోతె శ్రీనివాస్
MPTC ఆత్మకూర్
MPTC పోరం అధ్యక్షులు
ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి
ZPTC నాగిరెడ్డిపేట్


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, రైతులకు,
తెలంగాణ రాష్ట్ర
అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
వెంకటేష్ గౌడ్
కాంగ్రెస్ పార్టీ మండల
అధ్యక్షులు-బాల్కొండ
షేక్ జావీద్ అలీ
కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్
మండల అధ్యక్షులు-బాల్కొండ


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
రైతులకు, తెలంగాణ రాష్ట్ర
అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
ఎన్. రాములు
అసిస్టెంట్ ట్రెజరి ఆఫీసర్ - ఆర్మూర్


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.
ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవ శుభాకాంక్షలు
పంచాయతి రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం - ఎల్లారెడ్డి


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ
గౌ॥ శ్రీ॥ డా॥ ఆర్. భూపతి రెడ్డి గారు
నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు
మోత్కూరి నవీన్ గౌడ్
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు-ఇందల్వాయి
చిన్నరెడ్డి సంతోష్ రెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు
నోముల బద్దం వెంకట్ రెడ్డి
డిసిసి డెలిగేట్
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, రైతులకు,
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
చింతల కిషన్
మాజీ ఎంపిటిసి-తిర్మన్‌పల్లి
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
కుంట గంగారెడ్డి (లారీ)
మండల ట్రెజరర్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | జూన్ 02, 2024 | www.navatelangana.com

ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని సాలూర క్యాంప్ గ్రామంలో శనివారం గ్రామస్తులు హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో హెూమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎంతో మహిమగల ఈ హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయని వారు పేర్కొన్నారు.


హోమం చేస్తున్న పండితులు

బస్‌స్టాండ్‌లోనే ప్రైవేట్ వాహనాలు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో బస్‌స్టాండ్ ప్రయాణికుల రద్దీ ఒకవైపు, బస్సులు ఒకవైపు అనుకుంటే, అక్కడే ప్రైవేట్ ఆటోలు, పండ్ల, స్ట్రీట్‌ఫుడ్ బండ్లు దర్శనమిస్తున్నాయి. మునపటి కంటే బస్సులు తక్కువ అయినాయని ప్రయాణికులు సతమతమవుతున్నారు. దినమంతా కిరాయి కొరకు ప్రైవేట్ వాహనాలు బస్‌స్టాండ్‌లోనే ఆపడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

- ఆందోళన చేపట్టిన కుటుంబీకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండలంలోని దుర్కిలోని రహదారి పక్కన ఉన్న కిరణం షాప్‌లో వస్తువులు దించుతుండగా బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడకు చెందిన బర్ల సాయిబాబా (28) అనే హమాలీ విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. బాన్సువాడ రూరల్ సి ఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ పట్టణంలో ఓ ప్రైవేటు హెూల్ సేల్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న సాయిబాబా విధుల్లో భాగంగా నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలోని ఓ కిరాణం షాప్ లో వస్తువులు దించే సమయంలో విద్యుత్ తీగలు తగిలి సాయిబాబా తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రుని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సాయిబాబాకు కొద్ది రోజుల క్రితమే పెళ్లి జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాన్సువాడ హోల్‌సేల్ షాపు యజమాని, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే తమ కొడుకు మృతి చెందాడని మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనలకు దిగారు. ఏదైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలంటూ పోలీసులు శాంతింపజేసి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాన్సువాడ గ్రామీణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. వీరి వెంట నసురుల్లాబాద్ ఏఎస్ఐ వెంకటరావ్ ఉన్నారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్

నవతెలంగాణ-కామారెడ్డి

45,46,28 వార్డులో రోజు చెత్త సేకరించే ఆటో వచ్చిన కొందరు ప్రజలు పెద్దబజార్‌రోడ్, పిర్లదర్గా చౌరస్తా వద్ద చెత్త వేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలా ఎవరైనా చెత్త వేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెత్త ఆటో వచ్చిన ఇలా చెత్త వేయడం వలన చుట్టూ పక్కల ప్రజలకు ఆరోగ్యసమస్యలు వస్తాయని అన్నారు. చెత్త వేసే ఎవరైనా సరే మానవతావాదంతో ఆలోచించి రోడ్లపై చెత్త వేయవద్దని వేడుకుంటున్నామని తెలిపారు. ఆదివారం ఆటో రాదు.. కాబట్టి ఏదైనా సంచిలో నిల్వ ఉంచుకొని మరుసటి రోజు ఆటోకు ఇవ్వాలన్నారు.



కేసీఆర్ అన్ని రకాలుగా

అప్పులపాలు చేసిండు

- చేపలు, గొర్రెలు అనేక పథకాల్లో అవినీతి
- కవిత.. లిక్కర్ దందాతో ఢిల్లీలో పరువు తీసింది
- పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేస్తాం
- బీఆర్ఎస్‌కు ఒక్క ఎంపీ సీటూ రాదు
- రాష్ట్ర రోడ్డు భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

'కేసీఆర్ రకరకాలుగా రాష్ట్రాన్ని అప్పుల పాలుచేశాడు. చేపలు, గొర్రెల పథకం మొదలు అనేక పథకాల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయి. నిజామాబాద్ ఎంపీగా కల్వకుంట్ల కవితను ప్రజలు గెలిపిస్తే లిక్కర్ దందాతో ఢిల్లీలో పరువు తీసింది. బీఆర్ఎస్‌కు ఒక్క ఎంపీ సీటూ రాదని' రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరైన అనంతరం డిచ్‌పల్లి మండలంలోని బర్దిపూర్ శివారులో ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం 10 ఏళ్ళలో ఏం చేశారని చెప్పకుండా రాముడితో ప్రచారం చేసుకుంటున్నారన్నారు. మూడు నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్ అర్ అర్ టాక్స్ అంటూ విష ప్రచారం చేసి లబ్ది పొందాలని చుశారని మండిపడ్డారు. అందే శ్రీ రాసిన గీతంపై, లోగోపై కేటీఆర్ ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో అర్థం కాలేదన్నారు. లిక్కర్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కామ్, ధరణి స్కామ్ ఇంకా ఎన్ని స్కామ్‌లో ఉన్నాయో ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయని వివరించారు. ఎంపీగా ఉన్న తనను ఏనాడు కేసీఆర్ కలవనివ్వలేదని, నిర్బంధ తెలంగాణగా కేసీఆర్ పాలన చేశాడని విమర్శించారు. బోధన్ చెక్కర ఫ్యాక్టరీని పునరుద్ధరణ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ కి దక్షిణ, ఉత్తర తెలంగాణ అనే తేడా లేకుండా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చివరకు ఆరుగురు నుంచి ముగ్గురు మాత్రమే పార్టీలో మిగులుతారని, బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో ఇక ఉండదని జోస్యం చెప్పారు.

రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ కుటుంబం దోచుకుందని మంత్రి విమర్శించారు. కేసీఆర్ జర్నలిస్ట్ కాలనీలు ఏర్పాటు చేస్తామని మోసం చేశారన్నారు. రాష్ట్రం కోసం 1200 మంది అమరుల త్యాగం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, జూన్ 2న ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ తలపెట్టిందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు స్కాములతో తెలంగాణ పరువు తీశారని మండిపడ్డారు. కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. బతుకమ్మల చాటున కవిత లిక్కర్ దందా చేసిందని ఆరోపించారు. బీజేపీ మతప్రాతిపదికన ఓట్ల రాజకీయం చేస్తోందని విమర్శించారు. జూన్ 5 నుండి అభివృద్ధి పైనే మా దృష్టి ఉంటుందని, రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్‌తో యువతకు ఉపాధి కల్పిస్తామని పునరుద్ఘాటించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో జూన్ 4 తర్వాత బీఆర్ఎస్ ఖతమవు తుందని జోస్యం చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 9 నుంచి 13 సీట్లు గెలుస్తుందన్నారు. రాష్ట్రంలో మరో పదేళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15 నుంచి రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ పారదర్శకంగా పాలన సాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నాయకులు గడుగు గంగాధర్, కేశ వేణు, మునిపల్లి సాయిరెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, జావీద్ అక్రంతో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం..

హైదరాబాద్ నుండి డిచ్ పల్లి మండలం లోని బర్దిపూర్ శివారు లోని ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. పూలమాలలు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, డిసిసి డెలిగేట్ వెంకట్ రెడ్డి, ట్రెజరర్ కుంట గంగారెడ్డి, బైరయ్య, నారాయణ, కుమ్మరి గంగాధర్, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మా భూముల్లో కరెంట్ ఎలా ఆపుతారు..?

- పురుగుల మందు డబ్బాలతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా
- అన్ని సరిగ్గానే ఉన్నాయంటూనే మళ్లీ సర్వేలు ఎందుకని ప్రశ్న

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మాట్లాడుతున్న పలువురు

మండలంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు, మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అధికారుల వైఖరి, అధికార పార్టీ నాయకుడి వైఖరిని నిరసిస్తూ పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగారు. తమ భూముల్లో పంటలు పండించేందుకు అవసరమైన విద్యుత్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్యాయంగా అడ్డుకుంటున్నారని నిరసిస్తూ రైతులు పురుగుల మందు డబ్బా చేత పట్టుకొని న్యాయం జరగకపోతే ఆత్మహత్యలు చేసుకుంటామని చేసిన ఈ నిరసన కలకలం సృష్టించింది. బాధితులు, తహసిల్దార్ ఆంజనేయులు పేర్కొన్న ప్రకారంగా వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చౌట్ పల్లి కి చెందిన మాజీ సర్పంచ్ మారు శంకర్ కుటుంబం తోపాటు మరో రెండు రైతు కుటుంబాలు మండలంలోని చౌట్ పల్లి పక్కనే గల అమీర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 73లో గల 20 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. గతంలో ఈ భూమిపై వివాదం నెలకొనగా రెవిన్యూ, అటవీ శాఖ ఉన్నతాధికారులు జాయింట్ సర్వే నిర్వహించి మాజీ సర్పంచ్ శంకర్, సదరు రైతులకే ఈ భూమి చెందుతుందని తెలిసి చెప్పారు. ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం కూడా లేదని తేల్చారు. అనంతరం ఈ భూముల్లో అభివృద్ధి పనుల క్రమంలో విద్యుత్ స్తంభాలు, లైన్ పనులు చేసుకుంటున్నారు. శనివారం ఉదయం విద్యుత్ అధికారులు విద్యుత్ పనులకు రాకపోవడంతో రైతులు బషీరాబాద్ ట్రాన్స్కో ఏఈ కృష్ణను ఫోన్ చేసి అడిగారు. సమాధానంగా ఈ భూమిలో పనులు చేసేందుకు కరెంటు సిబ్బంది ఎందుకు తొందర పడుతున్నారు.. ఆ భూములపై ఫిర్యాదు వచ్చింది అని తహసిల్దార్ ఫోన్‌లో చెప్పడంతో తాము పనులకు రాలేదని ఏఈ వివరించాడు. దీంతో తీవ్ర ఆందోళన చెందిన రైతులు వారి కుటుంబ సభ్యులతో తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగారు. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న పాత్రికేయులకు, కార్యాలయానికి పనుల మీద వచ్చిన జనాలతో వారి గోడు వెల్లబోసుకున్నారు. ఉన్నతాధికారులే జాయింట్ సర్వే చేసి ఎటువంటి సమస్య లేదని తేల్చాక... విద్యుత్ అధికారులు అనుమతులు కూడా ఇచ్చాక బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ఈ భూమి వివాదంలో ఉందని, అక్రమంగా ఆక్రమించుకున్నదని అటవీ మంత్రి కొండ సురేఖకు తప్పుడు ఫిర్యాదు చేశాడని బాధిత రైతులు చెప్పారు. దీంతో మంత్రి కొండ సురేఖ ఎండార్స్ చేసి ఇచ్చిన కాగితం ఆధారంగా తహసిల్దార్ విద్యుత్ లైన్ పనులు ఆపించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఇబ్బందులపాలు చేయడానికే మరోసారి సర్వే చేస్తామంటున్నారని వాపోయారు. సమాచారం అందిన ఎస్ఐ రాజశేఖర్ తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా చేస్తున్న రైతులకు నచ్చజెప్పి కార్యాలయం లోపలికి తీసుకెళ్లారు. చర్చల సందర్భంగా సైతం తహసిల్దార్ మాట్లాడుతూ ఇప్పటికీ సదరు రైతుల పక్షాన అన్ని పత్రాలు, అనుమతులు సక్రమంగానే ఉన్నాయని, వివాదం ఏమి లేదంటూనే మంత్రి నుండి ఎండార్స్మెంట్ వచ్చింది కాబట్టి ఉన్నతాధికారులకు నివేదించక తప్పడం లేదని పేర్కొనడం కోసం మెరుపు. కాగా ఈనెల 12వ తేదీ వరకు సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని, అప్పటివరకు వేచి ఉండాలని రైతులకు తహసీల్దార్ హామీని ఇచ్చారు.

నకిలీ విత్తనాలతో రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

- ఎస్సై, ఏవో హెచ్చరికలు జారీ

నవతెలంగాణ-మద్నూర్

నకిలీ విత్తనాలతో రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై, ఏవో, హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని మేనూర్, పెద్ద ఎక్లరా, గ్రామాల్లోగల ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అలాగే సీడ్స్ షాప్స్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ.. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకు రావాల్సిందిగా రైతులను కోరారు. ఎవరైనా అలా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వానాకాలం పంట సాగులో భాగంగా రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. లైసెన్సు గల షాపుల్లోనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, రసీదులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. దుకాణదారులు అధిక ధరల అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు ఎంఆర్పి రేట్లకే అమ్మాలని సూచించారు. రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలు అమ్మకూడదని ఒరిజినల్‌గా విత్తనాలు అందించాలని ఫర్టిలైజర్, పెస్టిసైడ్ సీడ్స్ షాపుల యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు.


నకిలీ విత్తనాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

విత్తనాలు కొంటున్నారా..?

రైతులు ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. డీలర్లూ నిబంధనలు పాటించాల్సిందే..

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రస్తుత కాలంలో పంట చేతికి వస్తేనే రైతు రాజు అవుతున్నారు. అకాల వర్షం, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ విత్తనాల కారణంగా పంట చేతికి రాని సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ.. రైతు నట్టేట మునుగుతున్నారు. రైతులు ఓ వైపు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగితే.. మరోవైపు నకిలీ విత్తనాల కారణంగా నష్టపోతున్నారు. రైతులకు పంట నష్టం జరిగినా.. జరిగిన నష్టానికి పరిహారం రావడానికి చాలా మార్గాలున్నాయి. ఏ విధంగా పంట నష్టం జరిగినా.. రైతును కాపాడటానికి ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగితే ఒకవైపు ఫసల్ బీమా యోజన పథకం ఉండగా.. మరోవైపు నకిలీ విత్తనాల కారణంగా పంట నష్టం జరిగితే రైతు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లులు, విత్తనం ప్యాకెట్ల ఆధారంగా కన్స్యూమర్ కోర్టులో కేసు వేస్తే కంపెనీ, విత్తనాలు అమ్మిన విక్రయదారు నుండి నష్టపరిహారాన్ని పొందవచ్చు. విత్తనాల కొనుగోలులో రైతులకు అవగాహన లేకనో.. లేదా విత్తనాలు విక్రయించే వారు మోసం చేయడంతోనో అనేక మంది రైతులు ఎక్కడో ఓచోట తమ పంటలను నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. అందులో భాగంగా వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధానంగా నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులు విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే విత్తనాలు విక్రయించే దుకాణాలను తనిఖీ చేసి.. అందులో ఏ రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయి..? స్టాక్ వివరాలను పరిశీలించి విత్తన డీలర్లకు సైతం నిబంధనలు తెలియజేస్తున్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని ఇటు వ్యవసాయాధికారులతో పాటు పోలీసులు కూడా హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు, విత్తనాల విక్రయంలో డీలర్లు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.



విత్తన విక్రయ డీలర్ పాటించాల్సినవి..

- షాప్‌కి లైసెన్స్ పేరుతో, ప్రొప్రైటర్ పేరుతో, లైసెన్స్ నెంబర్‌తో బోర్డు ఉండాలి.
- షాప్ బయట ధర పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలి, ఏ విత్తనాలు ఉన్నాయో, ఎంత రేటు అనేది పూర్తి వివరాలతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలి.
- షాప్‌లో పత్తి విత్తన రకానికి పీసీ, ఇన్ వాయిస్ ఉండాలి (పీసీ మీద షాప్ పేరు ఉండాలి). పత్తి విత్తన ప్యాకెట్స్ రకంతో సహా స్టాక్ బుక్‌లో ఉండాలి.
- ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలి. రైతుకు ఇచ్చే బిల్లులో రైతుకు ఉన్న భూమికి తగ్గట్టు విత్తన బ్యాగు - పాకెట్ బిల్ ఇవ్వాలి.
- ఏవో సంతకాలు స్టాక్ బుక్, రసీదు బుక్ ల మీద సంతకాలు లేకుండా విత్తనాలు అమ్మకూడదు.
- విత్తన లైసెన్స్ వివరాలు షాప్‌లో కనబడే విధంగా ఏర్పాటు చేయాలి.

విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- వ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలి.
- సీల్ సరిగ్గా ఉన్న బస్తాలను, ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి.
- బస్తా ప్యాకెట్‌పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నెంబర్లను గమనించాలి.
- కొనుగోలు బిల్లుతోపాటు నెంబర్, విత్తన రకం, గడువు తేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రసీదు పొందాలి.
- రైతు సంతకం కూడిన బిల్లుపై ఉండేలా చూసుకోవాలి.
- ప్రైవేట్ విత్తన సంస్థలు చేసే ప్రచారానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయరాదు.
- విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయ శాఖ అధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలి.
- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలు ఉంటే వాటిని తీసుకోవడం ఉత్తమం.
- ఎరువులను లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనాలి. కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన సరైన బిల్లులు పొందాలి.
- డీలర్ పుస్తకాలలో రైతు విధిగా సంతకం చేయాలి.
- మిషన్ కుట్టు ఉన్న ఎరువు బస్తాలు మాత్రమే కొనాలి.
- సీసంతో సీల్ ఉందో లేదో నిశితంగా పరిశీలించాలి.
- బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉండాలి.
- కొనుగోలు చేసిన ఎరువుల విషయంలో ఏదైనా అనుమానం వస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలి.

ఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ సమావేశం

నవతెలంగాణ-ఏర్గట్ల



ఏర్గట్ల మండలకేంద్రంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. రేండ్ల రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ... జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో భాగంగా కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, అధైర్యపడొద్దని తెలిపారు. ఏర్గట్ల సెంటిమెంట్ లో భాగంగా రేవంత్ రెడ్డి సీఎం కావాలని కట్టిన ముడుపును త్వరలోనే విడిపించేందుకు ప్రయత్నం చేద్దామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియానికి లక్ష రూపాయలు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో నిర్మితమౌతున్న ఇండోర్ స్టేడియం కోసం తనవంతు సహాయంగా ముప్కాల్ వాస్తవ్యులు మమత నర్సింగ్ హెూం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి తన వంతు సహాయంగా లక్ష రూపాయలను విరాళంగా శనివారం అందజేశారని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గంగాధర్ రెడ్డి తెలిపారు. ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు అంజయ్య, గద్దల గంగారాం, చింతకింది నర్సయ్య గోపి రాము, జక్కుల ప్రవీణ్, దినేష్, షబ్బీర్, గిరి స్వామి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పలువురు

టీచర్స్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవం



కమాన్‌ను ప్రారంభిస్తున్న కాలనీ వాసులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల హనుమాన్ దేవాలయంలో వీర హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులు చందాలు పోగుచేసి టీచర్స్ కాలనీ ముఖ ద్వారం కమాన్ నిర్మాణం చేపట్టారు. ప్రారంభోత్సవంలో భాగంగా సీనియర్ సిటిజన్స్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ హాజరయ్యారు. కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కే.రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రంగాచారి, సురేందర్ రెడ్డి, అలాగే కాలనీ కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి, కాలనీ అధ్యక్షులు కొంతం మురళీధర్, వైస్ ప్రెసిడెంట్ ధనుంజయ రెడ్డి, క్యాషియర్ సురేందర్ రెడ్డి, సెక్రెటరీ దున్నాల రామా గౌడ్, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కొంతం మురళీధర్ మాట్లాడుతూ మా కాలనీ ముఖద్వారానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్



జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ శనివారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు నామమాత్రంగా ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. కావున అధికారులు రైతులను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాలు ఉన్న షాపులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం జీలుగు విత్తనాలను సరిపడా పంపిణీ చేయాలని కోరారు. రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ ఉన్నత పాఠశాల 2001-2002 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన విద్యాని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారిని సన్మానించడంతోపాటు, వారిలో డిగ్రీ గురుకులలో లెక్చరర్‌గా ఉద్యోగం సాధించిన చైతన్య శాంతి, పాఠశాల లో టీచర్ ఉద్యోగం సాధించిన బి.సురేష్, ఎలక్ట్రిసిటీ శాఖలో ఉద్యోగం చేస్తున్న శ్రీకాంత్ , ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగం చేస్తున్న సుంకరి ప్రభాకర్, దాసరి శ్రీకాంత్‌ను సన్మానించారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం పట్ల వారు భావోద్వేగాలకు లోనయ్యారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ గజిటెడ్ హెడ్మాస్టర్లు రామ్ కిషన్‌రావు, మట్ట గంగాధర్; రాజేశ్వర్ రెడ్డి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

శేఖర్‌గ్యాస్ ఏజెన్సీ ముందు కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగర కేంద్రంలోని శేఖర్‌గ్యాస్ ఏజెన్సీ ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు హనుమాన్లు మాట్లాడుతూ.. ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న యాజమాన్యం అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని సమ్మెలో భాగంగా సివిల్ సప్లైస్ కార్పోరేషన్ కమిషనర్ డిఎస్ చౌహాన్ హైదరాబాద్‌కు మెయిల్ ద్వారా వినతి పత్రం పంపించారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. యాజమాన్యం బేషాలకు పోకుండా కార్మిక నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సానుకూల వాతావరణంలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాండ్ల సాయన్న, రవికుమార్, బాల లింగం, శివకుమార్, బబ్లు, గంగాధర్, రాజు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతతో పూర్తి చేయించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు వీలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను నాణ్యతతో పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం సందర్శించి పనులను పరిశీలించారు. తరగతి గదులు, కిచెన్ షెడ్, నీటి సంపు తదితర చోట్ల కొనసాగుతున్న పనులను తనిఖీ చేసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని పాఠశాలలను సందర్శిస్తూ, పనుల తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ను ఆదేశించారు. పాఠశాలలు తెరుచుకునే సమయం నాటికి అన్ని పనులు పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించాలని, పనులకు ఆటంకాలు ఏర్పడకుండా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో నీటివసతి, టాయిలెట్స్ తప్పనిసరి ఉండాలని, బడి ఆవరణను శుభ్రం చేయించాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



నిజామాబాద్ సిటీ: పనులను పరిశీలిస్తున్న కలెక్టర్



ఆర్మూర్‌లో...

అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన

ఆర్మూర్ : పట్టణంలో పలు పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలని, నాణ్యతతో కూడిన పనులు చేయాలని కాంట్రాక్టర్లకు స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ రఘు పాల్గొన్నారు

దాతకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయి దేవాలయం, సారం గుట్ట అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించిన ఎన్ఆర్ఐ డాక్టర్ సరసం రాజేశ్వర్ ను శనివారం ఆలయ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన సరసం రాజేశ్వర్ శ్రీ శిరిడి సాయి, సారంగట్ట అయ్యప్పస్వామి దేవాలయాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల అమెరికా నుండి వ్యక్తిగత పనుల నిమిత్తం స్వగ్రామానికి విచ్చేసిన ఆయనను ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు ఆలయాల సందర్శనకు ఆహ్వానించారు. సారం గుట్ట అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించిన డాక్టర్ రాజేశ్వర్‌ను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. షిరిడి సాయి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు గురు స్వామి మేడారం భూమన్న, బద్దం గంగారెడ్డి, అవారి పెద్ద బాజన్న, బద్దం శ్రీనివాస్, బద్దం తిరుపతిరెడ్డి, బద్దం సుభాష్ రెడ్డి, ఉత్తూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.



దాతను సన్మానించిన పలువురు

కాంగ్రెస్ ప్రభుత్వంలో యువకులకు పెద్దపీట

- యూత్ కాంగ్రెస్ నుండి మంత్రి స్థాయికి వచ్చా
- మంత్రికి సన్మానం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నేను కూడా యూత్ కాంగ్రెస్‌నుండి మంత్రి స్థాయికి వచ్చానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిజామాబాద్ బృందావన్ గార్డెన్‌లో జరిగే ప్రైవేట్ కార్యక్రమానికి హాజరు కావడానికి వస్తుండగా ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకులంతా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నేను కూడా యూత్ కాంగ్రెస్ నుండి మంత్రి స్థాయికి వచ్చానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువకులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, అరుణ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల వృత్తి పునరుద్ధరణ దరఖాస్తులకు నోటిఫికేషన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్‌లలో న్యాయవాదులుగా కొనసాగుతున్న వారు తమ న్యాయవాద వృత్తిని పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు. గత ఏప్రిల్ నెలలో బార్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయం మేరకు ప్రతి న్యాయవాది విధిగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పామ్‌ను ఆగస్టు 31, 2024 వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో గల తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో దాఖలు చేయాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ అనుసారం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు పామ్ ఎ. కాలమ్ 1.2.3 పూర్తి చేయాలని పేర్కొన్నారు. పామ్‌కు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్రోల్ సర్టిఫికెట్, సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ లేదా బార్ కౌన్సిల్ జారీచేసిన న్యాయవాది గుర్తింపు కార్డు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, టిఎస్ సిఏపి వెరిఫికేషన్ ఫండ్ పేరున 500 రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యేవిధంగా లేదా హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు నగదు చెల్లించవచ్చని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా సంబంధిత కోర్టులలో న్యాయవాదిగా వృత్తిలో కొనసాగుతున్నట్లుగా వకాలత్ నామాలు, మెమో ఆఫ్ అప్పీయరన్స్, కోర్టుల కాజ్ లిస్ట్, జడ్జిమెంట్స్, ఆర్డర్స్ జత చేయాలని పేర్కొన్నారు. ఐదేళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నట్లు ధృవీకరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు ఉన్న అధికారిక యంత్రాంగం పరిశీలించి తదుపరి న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ జారీకి వీలు అవుతుందని తెలియజేశారు. దరఖాస్తులలో సంబంధిత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించారు.

నేడు హరిదా రచయితల ఆధ్వర్యంలో

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ- భీంగల్ రూరల్

ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అవతరించి దశాబ్ద కాలం అవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హరిదా రచయితల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్ని జూన్-2 ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రముఖ కవి, కార్యక్రమ సమన్వయకర్త, కంకణాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మొదట తెలంగాణ ఉద్యమకారుడు మోరేశ్వర్ భాస్కర్ ను సన్మానిస్తామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ మద్దుకూరి సాయిబాబు వ్రాసిన "అనుపమానం అన్నదానం" కథను ఆవిష్కరిస్తారని తెలిపారు. తదనంతరం మంచి కవిత్వం - 4 శీర్షికన కవి సమ్మేళనం ఉంటుందని, కవి సమ్మేళనం లో కవితా పఠనం చేసిన కవులను, కవయిత్రులను సత్కరిస్తారని పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కవయిత్రులు అధిక మొత్తంలో పాల్గొనాలని సూచించారు.

వరద కాలువలో మృతి దేహం లభ్యం

నవతెలంగాణ-మోర్తాడ్



మృతి చెందిన సుధాకర్

మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల వరద కాలువలో శనివారం మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. వరదకాలువలో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై అక్కడికి వెళ్లి పరిశీలించగా మండల కేంద్రానికి చెందిన కూరగాయల సుధాకర్ (34) తాగడానికి డబ్బులు లేక శుక్రవారం వరదకాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సుధాకర్ భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.

ఉత్తమ విద్యుత్ ఉద్యోగులు వీరే..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ కంపెనీ ఆఫీసు టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కే.వరుణ్ రెడ్డి కంపెనీ లెవల్లో ఉత్తమ పర్ఫామెన్స్ ఇంజనీర్స్ కు ప్రశంసలు అందజేయనున్నారు. నిజామాబాద్ కంపెనీ స్థాయిలో మూడవ స్థానంలో ఏస్ఈ ఆపరేషన్ రవీందర్ రాపల్లి, పట్టణ ప్రాంతంలో కంపెనీ స్థాయిలో సుభాష్ నగర్ ఏఈ గంగా శేఖర్, గ్రామీణ ప్రాంతంలో కోటగిరి ఏఈ నాయిని కృష్ణ ప్రథమ స్థానంలో నిలిచారు. పట్టణ ప్రాంతంలో ఉత్తమ సబ్ డివిజన్ కంపెనీ స్థాయిలో ఉత్తమ ఏడిఈ టౌన్ టు తోట రాజశేఖర్, నిజామాబాద్ రెండవ స్థానంలో, గ్రామీణ ప్రాంత సబ్ డివిజన్ కంపెనీ స్థాయిలో ఉత్తమ నవీపేట్ ఏడిఈ సుహాసిని నిలిచారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో వరంగల్ కంపెనీ ఆఫీసులో సిఎండి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులను ప్రశంసించనున్నారని తెలిపారు.

హాకీ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

- జిల్లా ఓలంపిక్ సంఘం వైస్ ప్రెసిడెంట్ గాదరి సంజీవరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇందూర్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మైదానం లో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సెపక్ తక్రా జిల్లా సెక్రెటరీ, జిల్లా ఒలంపిక్ సంఘం వైస్ ప్రెసిడెంట్ గాదారి సంజీవరెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పలు సూచనలు అందించి వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షకులు ఇచ్చే సూచనలతో ఆటలో మెలుకువలు నేర్చుకోవాలని, అలాగే క్రీడాస్ఫూర్తిని అలవార్చుకోవాలని, గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. అలాగే సీనియర్ క్రీడాకారులను అభినందించారు. జిల్లా మైదానంలో కోచ్‌లేకున్న సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి వారిని అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ హాకీ ప్లేయర్ చిన్న గంగాధర్, పీఈటి డాక్టర్ స్వామి కుమార్, జయవర్ధన్,దినేష్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



నాణ్యతతో పనులను పూర్తి చేయాలి

- మండల ప్రత్యేక అధికారి యోహాన్



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి యోహాన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వృధా ఖర్చు లేకుండా నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి యోహాన్ అన్నారు. శనివారం డిచ్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మండల ప్రత్యేక అధికారి యోహన్, ఎంపీడిఓ రవీందర్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాలలో అవసరమైన పనులు కాంట్రాక్టర్ చేపట్టి ఆ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితాగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం మండలంలోని ఆయా గ్రామాలలో అమ్మ పాఠశాల పనుల పురోగతి తెలుసుకొని పలు సూచనలు, సలహాలను అందజేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా జరిగే నిర్మాణాలు, విద్యుత్ కనెక్షన్ పనులు, మంచి నీటి వసతితోపాటు అయా పనులను ఈ నెల 12 వరకు పూర్తి చేయాలనీ అదేశించారు. కార్యక్రమంలో పిఅర్ ఏఈ శ్రీధర్, ఇంచార్జీ మండల విద్యాశాఖ అధికారి రాజా గంగారారం, ప్రధానోపాధ్యా యులు, వీవోలు, పంచాయతీ కార్యదర్శులు నిట్టు కిషన్ రావు, కవిత, దివ్య లావణ్య, వినయ్, స్టేపేన్, కరీం, శ్రావణి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

త్రిలింగ రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయంలో శనివారం రోజు నూతనంగా నియమితులైన ఎంపీపీ వినీత దుర్గారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించినట్టు వారు పేర్కొన్నారు. వారి వెంట జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి ఉన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎంపీపీ


వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ బల్యాల రేఖా సుదర్శన్ కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఉరుదొండ వనితా రవిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందన తెలిపారు. వైస్ చైర్మన్‌ను సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

శిథిల భవనంలోనే ఇంటర్ సదువులు

- శిథిలావస్థకు చేరిన మధుమలాంచ కళాశాల భవనం
- మరమ్మతులకు నోచుకోని భవనంలోనే విద్యాబోధన

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ మధుమలాంచ జూనియర్ కళాశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో చేరిన ఈ సంవత్సరం కూడా ఆ భవనంలో విద్యాబోధన చేయడానికి అడ్మిషన్‌లు చేపడుతున్నారు. ప్రస్తుతం జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్ తరగతులను ప్రభుత్వం ప్రారంభించింది. కానీ ఈ కళాశాలకు ఇప్పటికి కనీస మరమ్మతులు చేయకపోవడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ కళాశాలలో ఎంఈసీ, ఎంపీసీ, సీఈసీ, బైపీసీ తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో విద్యాబోధన చేస్తారు. గత విద్యా సంవత్సరం ఈ కళాశాలలో 298 విద్యార్థులు విద్యాభ్యాసం చేశారు. అలాగే ఓ విద్యార్థిని 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. కానీ కళాశాలలో సరయిన సౌకర్యాలు లేక, భవనం సరిగా లేక గదులు, టాయిలెట్లు సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కళాశాల భవనం మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. కానీ ఇప్పటికీ దాని జాడలేదు. కళాశాల భవనం, తరగతి గదులు, ప్రిన్సిపాల్ కార్యాలయంలో సీలింగ్ పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారింది. తరగతి గదుల తలుపులు, కిటికీలు, విరిగిపోయి ఉండడం కిటికీలకు తలుపులు లేకపోవడం లాంటివి కనపడుతున్నాయి. దాంతో విద్యార్థులు ఈ గదులలో ఎలా చదువుకోవాలో అధికారులకే తెలవాలి. ఒకవైపు ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి చర్యలు చేపడుతున్నామని ప్రకటనలలో వివరిస్తున్న ఈ కళాశాల మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎండాకాలం సెలవుల్లో మరమ్మతుల కోసం కొలతలు తీసుకున్నారని త్వరలో పనులు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ కల్పనాకుమారి తెలిపారు. కళాశాలలు ప్రారంభం కావడం త్వరలో వర్షాకాలం కూడా సమీపిస్తుండడంతో మరమ్మతు పనులు ఎలా చేపడతారో, విద్యార్థులకు విద్యాబోధన ఎలా జరుగుతుందో అధికారులకే తెలియాలి. వేసవి సెలవుల్లోనే కళాశాల భవనం మరమ్మతులు చేసినట్లయితే నేడు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేదని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు.


శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ మధుమలాంచ జూనియర్ కళాశాల


విరిగిన పాఠశాల తలుపులు

త్వరలో మరమ్మతు పనులు..

ప్రభుత్వ మధుమలంచ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ఎండాకాలంలోనే కొలతలు తీసుకున్నారని త్వరలో భవన మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టినం. ప్రస్తుతం విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తరగతులు నిర్వహించడానికి చర్యలు చేపట్టాం. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయి.

\- ప్రిన్సిపాల్ కల్పనా కుమారి



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని అనీల్ టాకీస్ రోడ్డు దగ్గర గల శ్రీమతి కెనాల్‌లో 30వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి శవం నీటిలో పడి ఉన్నదని పట్టణ పోలీసులకు సమాచారం రాగా ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా.. వ్యక్తి మృతదేహం నీటిలో పడి ఉన్నట్టు గుర్తించారు. కాగా మృతుని వివరాలు తెలియరాలేదు. కాగా వ్యక్తి మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు సీఐ వీరయ్య తెలిపారు. ఎవరైన మృతుడిని గుర్తిస్తే బోధన్ పట్టణ సీఐ 8712659870 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని ము త్యంపేట గ్రామానికి చెందిన బండారి భూదేవి అనారో గ్యంతో బాధపడుతుం డడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుండి రూ.2 లక్షల 10 వేయిల రూపాయలు మంజూరు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ముత్యంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆశబోయిన శ్రీనివాస్, శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

అలుగును దున్నేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్‌కు, ఇరిగేషన్ ఏఈకి ఫిర్యాదు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట గ్రామ శివారులో గల సిద్ధారపు చెరువు అలుగును అదే గ్రామానికి చెందిన పోతుల రాజిరెడ్డి దున్నివేసి, పంట పొలానికి సాగుకు సిద్ధం చేశాడని, చెరువుకు, చెరువు కింద సాగు చేసే భూములకు ముప్పు ఉన్నందున ఆ వ్యక్తిపై చర్యలు తీసుకొని, అలుగుకు అడ్డంగా సాగు చేస్తున్న భూమిని అలుగు నుండి నీరు వెళ్లిపోవడానికి నాలాను ఏర్పాటు చేయాలని రైతులు తహసిల్దార్ రోజాకు, ఇరిగేషన్ ఏఈకి శనివారం రైతులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో తెడ్డు రాజు, పోతుల లింగారెడ్డి, పోతుల నరసింహులు, పోతుల భాస్కర్ రెడ్డి, పోతుల శ్రీను, పోతుల గంగారం తదితరులు ఉన్నారు.

అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవద్దు

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లల అడ్మిషన్లు తీసుకోవద్దని మండల విద్యాధికారి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బిచ్కుంద మండలంలోని కందర్‌పల్లి చౌరస్తాలోని రేకుల షెడ్డులోకి బిచ్కుంద నుంచి మార్చి ఎలాంటి అనుమతి లేకుండా నూతన ప్రైవేట్ పాఠశాల రేకుల షెడ్డుతో నిర్మాణం చేసి రిఫుల్స్ లర్నింగ్ స్కూల్ పేరున విద్యార్థుల అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహిస్తున్నారని ఈ పాఠశాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేదని తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అనుమతులు లేని పాఠశాలలో చేర్పించరాదని పేర్కొన్నారు. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా విద్యాధికారికి తెలియజేసి అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మండల విద్యాధికారి తెలియజేశారు.

శెట్టిపల్లి సంగారెడ్డిలో ఎడ్లబండ్ల ప్రదర్శన


ఎడ్ల బండ్ల ప్రదర్శన

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డిలో శనివారం గ్రామదేవతలకు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించినట్టు గ్రామస్తులు తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటివారంలో గ్రామంలోని గ్రామదేవతలకు ఆనవాయితీగా ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు వివరించారు. అనంతరం అమ్మవార్లకు ఓడి బియ్యం నైవేద్యం సమర్పించారు. ఎడ్లబండ్ల ప్రదర్శనలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా ఆదివారం బోనాలు, సోమవారం రథోత్సవం ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా మాల పోచమ్మ కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో మాల పోచమ్మ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం బియ్యం సుక్కించుట, పుట్టమన్ను, అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు.

చట్టాలపై అవగాహన


అవగాహనలో పాల్గొన్న పోలీసులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం పోలీసులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నరసయ్య ఆదేశాల మేరకు బోధన్ కోర్టు ప్రాంగణంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో 'భారతీయ న్యాయ సంహిత చట్టం 2023' గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ క్లుప్తంగా వివరించారు. అలాగే 'భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023' గురించి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి వివరించారు. 'భారతీయ సాక్ష్య అదినియం న్యాయం 2023' గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యాంరావు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు రుద్రూర్ సర్కిల్ సీఐ జయేష్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వర్ని పి.పద్మరావు, ఎక్సైజ్ సీఐ బి.పవన్ గౌడ్, ఎస్ఐ కోటగిరి సందీప్, రుద్రూర్ ఎస్సై అప్పారావు, బోధన్ టౌన్ ఎస్ఐ రామారావ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే.బాబు, ఎండి ఇలియాస్, రెంజల్ ఏఎస్ఐ బాబు రావ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వందన, బోధన్ కోర్టు పోలీస్ కానిస్టేబుల్, ఎక్సైజ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎంపిడివో రాజేశ్వర్


శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడివో

నవతెలంగాణ-గాంధారి

మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఎంచుకుందని మండల అభివృద్ధి అధికారి శ్రీ రాజేశ్వర్ అన్నారు. శనివారం స్థానిక జువ్వాడి గ్రామ సంఘం భవనంలో మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుందని ప్రకటించిన నేపథ్యంలో పాఠశాలల ఏకరూప దుస్తులను తయారు చేయడానికి మహిళా సంఘాలకు అప్పగించినట్టు వివరించారు. అందులో భాగంగానే ప్రతి ఒక్క మహిళ కుట్టు శిక్షణతో ఉపాధి పొందాలని మహిళలకు సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగరాజు, గ్రామ సంఘం అధ్యక్షురాలు బాలవ్వ సిసి భూమయ్య, వివోఏ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వారం రోజులుగా నీటి సమస్య

- తీర్చాలని కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో గల డబుల్ బెడ్ రూమ్‌లలో వారం రోజులుగా నీరు రాకపోవడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీరు రాకపోవడంతో తాము బిందెలు పట్టుకొని వెంచర్ల నుండి బిందెలలో నీటిని పట్టుకొని మహిళలు, చిన్న పిల్లలతో సహా నీరు మోసుకుంటున్నామన్నారు. ఏడు నెలలుగా నీటి సమస్య ఉందని ఉందని చెబుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకో వడం లేదన్నారు. ఎండాకాలం కావడం తో వాటర్ ట్యాంకర్ రాక తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నామని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరి స్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కే బాలాజీ, కే బీరయ్య, డి.నరసిం హులు, ఎండీ. ఫాష, ఎస్‌కే.అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

కాటేపల్లిలో ఉచిత పశువు వైద్య శిబిరం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్


పశు వులకు తప్పకుండా టీకాలు వేయించాలని పశు వైద్యశాఖ జూనియర్ డాక్టర్ రవీందర్ రైతులకు సూచించారు. మండలంలోని కాటేపల్లి గ్రామంలో శనివారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పశువులకు జబ్బువాపు, గొంతువాపు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. గ్రామంలో 140 ఆవులు, 217 గేదెలకు టీకాలు వేశామని తెలిపారు. కార్యక్రమంలో గోపాల మిత్రులు రవీందర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థకు చేరిన బస్టాండ్ పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌ను శనివారం జడ్పీటీసి సభ్యుడు మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో గల బస్టాండ్ శిథిలావస్థకు చేరిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు బస్టాండ్‌లోకి రాలేకపోతున్నారని అన్నారు. అదేవిధంగా బస్సులు కూడా బస్టాండ్ లోనికి రావడం లేదని రోడ్డుపైనే నిలబడి వెళ్ళిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉండాల్సిన బస్సులు రోడ్డుపైనే నిలుస్తున్నాయని బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డు రోడ్డుకు అడ్డంగా ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై బాన్సువాడ డిపో మేనేజర్ ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి నూతన బస్టాండ్ నిర్మించాలని ఆయన పేర్కొన్నారు.



ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేపట్టాలి

- బోధన్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్

ఈనెల నాలుగో తేదీన డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి సమీపంలో గల సిఎంసి కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్నందున ఓట్ల లెక్కింపులో పాల్గొనే సూపర్వైజర్లు, సిబ్బంది తమకు కేటాయించిన సమయానికి ఓట్ల లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని బోధన్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ అసెంబ్లీకి సంబంధించి 18 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కావున ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బోధన్ తహసీల్దార్ గంగాధర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని విత్తన డీలర్స్ షాప్‌లను గాంధారి మండల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులుతో, గాంధారి మండల వ్యవసాయాధికారి ఆర్.నరేష్ ఆకస్మాత్తుగా ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం గాంధారి, శ్రీరామకృష్ణ ట్రేడింగ్ కంపెనీ, శ్రీ బాలాజీ ట్రేడర్స్‌లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో స్టాక్ రిజిస్టర్‌లు, బిల్ బుక్స్, స్టాక్ బోర్డు, ధరల పట్టిక, వివిధ విత్తన కంపెనీల ఇన్వాయిస్‌లను పరిశీలించారు. అదే విధంగా రైతులకు బిల్లు ఖచ్చితంగా ఇవ్వాలని, కాలం చెల్లిన విత్తనాలు అమ్మినా, లూజు విత్తనాలు అమ్మినా, అధిక ధరలకు అమ్మినా విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు దుకాణదారులకు సూచించారు. అదే విధంగా విత్తనాలు అమ్మిన ప్రతి రైతు వివరాలు రిజిస్టర్‌లో నమోదు చెయ్యాలని అధికారులు సూచించారు.

వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌ను కలిసిన మైనార్టీ నాయకులు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మత్ హుస్సేన్‌ను హైదరాబాదులోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో శనివారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఆరిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పరిధిలో నెలకొన్న మైనార్టీల సమస్యల గురించి, మైనార్టీల అభివృద్ధి కోసం చేయాల్సిన పనుల గురించి ఆయనకు విజ్ఞప్తి చేశామని ఆయన కూడా సానుకూలంగా స్పందిస్తూ మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండి షకవత్ అలీ, కాంగ్రెస్ నాయకులు ఎండి మోహిత్, అఫ్జల్ హుస్సేన్, మహమ్మద్ ఖలీల్, అబ్దుల్ వాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మితో వెల్లివిరుస్తున్న ఆనందం

- నిత్యం రద్దీగా మారుతున్న బస్టాండ్లు
- కిక్కిరుస్తున్న బస్సులు



నవతెలంగాణ-కామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీనిచ్చింది. అందులో భాగంగా అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మిలో భాగంగా మహిళలకు ఉచిత పథకాన్ని ప్రారంభించింది. దీంతో తెలంగాణలోని మహిళల్లో సంతోషం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని మహిళలకు కల్పించడంతో నిత్యం బస్టాండ్లు రద్దీగా మారుతున్నాయి. బస్సుల్లో మహిళలకు కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

సమాజ బాగుకోసం సాహిత్యం

- నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైసా దేవదాస్



పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

సాహిత్యం సమాజ బాగును కోరుకుంటుందని నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైసా దేవదాస్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బీఈడీ కళాశాలలో తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు పుస్తకాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సాహిత్యం సమాజ బావను కోరుకుంటుందని, కవులు సమాజంలోని చెడును తొలగించి మంచిని పెంచుతున్నారని, అన్యాయాన్ని నిర్మూలించి సమసమాజ నిర్మాణానికి కవులు కృషి చేస్తారని అన్నారు. గఫూర్ శిక్షక్ రాసిన యుద్ధ గీతం, దీర్ఘ కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు. మరో పుస్తకం ఎన్నికల ముచ్చట్లుగా, ఉగాది కవితా సంకలనం, భావన సమీరాలు పుస్తకాన్ని విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి చేతల మీదుగా ఆవిష్కరించినట్టు తెలిపారు. అనంతరం కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ అక్షరాలు సమాజాన్ని వెలుగు బాటలోకి తీసుకు వెళుతుందని అన్నారు. కాశ నర్సయ్య రాసిన చిత్రాలకు పద్యరూప స్పందన పుస్తకాన్ని సూరారం శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ జి.లచ్చయ్య, సభాధ్యక్షులు శనిశెట్టి గంగప్రసాద్, మోహన్‌రాజ్, నవీన్ రెడ్డి, డాక్టర్ సుజాత, విజయశ్రీ, కవులు రామచంద్రం, నాగభూషణం, సీతాంబరం, తిరుపతి, యాదగిరి, చంద్రకాంత్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, బిబిపేట వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మవ్ ఇంద్రసేనారెడ్డి, కవులు, రచయితలు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్‌పై కేసు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందగా బస్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన కృష్టాజిగారి రాకేష్ రావు(26) కృష్టాజివాడి గ్రామానికి చెందిన చాకలి రాకేష్ కలిసి బజాజ్ పల్సర్‌పై కామారెడ్డికి వచ్చి స్వగ్రామానికి వెళ్తున్నారని పేర్కొన్నారు. నిజాంసాగర్ చౌరస్తా వరకు చేరుకోగానే, వారి వెనకాలే వస్తున్న ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి, ముందర వెళుతున్న మోటార్ సైకిల్‌ను ఢీకొన్నాడని తెలిపారు. వెనకాల కూర్చున్న రాకేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ ఉన్నవారు ప్రభుత్వ ఆస్పటల్ కామారెడ్డికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌కు రిఫర్ చేయడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్సకు హైదరాబాద్ తరలిస్తుండగా పాత రాజంపేట రైల్వే గేటు వద్దకు చేరుకోగానే రాకేష్ రావు మృతిచెందాడు. చాకలి రాకేష్ కి గాయాలు అయినాయి. రాకేష్ రావు భార్య సుస్మిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం

- పోడేటి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పదేళ్ల స్వరాష్ట్ర పాలనలో వివిధ రంగాలు అభివృద్ధి చెందాయని లక్షెట్టిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. విద్యుత్ కొరత, తాగు నీటి సమస్య, నిరుద్యోగం, నుండి పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఉద్యమ సారథి నుంచి ప్రభుత్వ అధినేతగా కేసీఆర్ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువచ్చారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనదైన శైలిలో వ్యవహరించి అభివృద్ధి పనులు చేపట్టారు. నేడు దేశంలో మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ అభివృద్ధిలో ముందజలో ఉంది. కాళేశ్వరం లాంటి ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వంటి నిర్ణయాలతో రాష్ట్రం చెరువులు, కాలువలతో కళకళలాడేలా చేశారు. విద్యుత్ సమస్యను నిర్మూలించి పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను మార్చారు. 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మరెన్నో రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆశిస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది

- పింగిలి రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ఎన్నో సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ సహకారంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని కాంగ్రెస్ మండల అధ్యఓడుడు పింగిలి రమేస్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ నాయకుల స్ఫూర్తిని, అమరుల త్యాగాన్ని గుర్తించి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రత్యేక చొరవ చూపించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని వాటి ప్రాముఖ్యతను వివరించేలా, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాబోయే రోజుల్లో తెలంగాణ విద్యా, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగలో అభివృద్ధి చెందాలని, దేశంలోనే మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను.

కల్తీదారులపై చర్యలు ఎక్కడ..?

- కల్తీ విత్తనాలతో రోడ్డున పడుతున్న రైతులు
- వత్తాసు పలుకుతున్న అధికారులు
- ముఖ్యమంత్రి ఆదేశాలు బేఖాతరు



నవతెలంగాణ-నసురుల్లాబాద్

కల్తీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పదేపదే హెచ్చరికలు జారీ చేస్తూ ముందస్తు చర్యగా పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ద్వారా నిఘా పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వ ఆదాశాలు బుట్ట దాకలవుతున్నాయి. పాలకుల అలసత్వం అధికారుల నిర్లక్ష్యంతో అక్కడక్కడ కల్తి విత్తనాలతో రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఇందులో భాగంగా బాన్సువాడ డివిజన్ పరిధిలోని ఉమ్మడి బీర్కూర్, కోటగిరి మండలంలో కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోయారు. నకిలీ విత్తనాలతో తాము నష్టపోయామని గ్రోమోర్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన రాస్తారోకో నిర్వహించారు. దీనితో నష్టపోయిన రైతులకు మే మాసంలోని 19న ప్రతి బస్తాకు రూ.20వేల చొప్పున రూ.10 లక్షల 40 వేల నష్ట పరిహారం కింద రైతుల ఖాతాలో జమ చేశారు. విక్రయించినవి నకిలీ విత్తనాలు అని తెలిసి రైతులకు నష్టపరిహారం చెల్లించినప్పుడు విక్రయించిన, సరఫరా చేసిన విత్తనాల యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై మండల ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఓవైపు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు విత్తనాలలో ఎలాంటి లోపాలు లేవు అంటూనే మరి నష్టపరిహారం ఎలా చెల్లించారంటూ అధికారులను రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ యజమానులు కుమ్మక్కై రైతులను నట్టేట ముంచే విధంగా ప్రయత్నిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. లైసెన్స్ కల్గిన షాపుల్లో క్రయవిక్రయాలు జరపాలని రైతులకు అవగాహన కల్పిస్తూ, సూచనలు చేశారు. బీర్కూర్ మండలం కేంద్రంలోని గ్రోమోర్ దుకాణంలో నకలి విత్తనాలు కొనుగోలు చేసి 18 మంది రైతులు 52 బస్తాలను కొనుగోలు చేశారు. ఇందులో కనీసం ఎకరానా 10బస్తాలు వెళ్లకపోవడంతో రైతులు ఆందోళన ధర్నా, రాస్తారోకోలు చేశారు. ఇరు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు వచ్చి రైతులను ఓదార్చారు. నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం 18 మంది రైతులు కొనుగోలు చేసిన 52 బస్తాలకు ఒక్క బస్తాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం సీడ్ యజమానులు చెల్లించారు. ఇంతవరకు బాగానే ఉన్నా నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించినప్పటికీ నకిలీ విత్తనాలు సరఫరా చేసిన యాజమాన్యాలపై విక్రయదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు... ఇప్పటికీ అధికారులు చెప్పకపోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా ఉండాలంటే నకిలీ విత్తనాలు సరఫరా చేసినవారిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

నకిలీలపై చర్యలు ఎక్కడ..

రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కానీ, అధికారులు కానీ కనీస చర్యలు తీసుకోవడం లేదు. బాన్సువాడ నియోజకవర్గంలో సీడ్స్ కల్తీ విత్తనాల భాగోతం కథ కంచికి చేరిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి, బీర్కూరు మండలంతో పాటు పలు గ్రామాల రైతులు ఆర్కే సీడ్స్‌కి సంబంధించిన వరి విత్తనాలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయారు. కోటగిరి, బీర్కూరు మండలంలోని గ్రామాల్లో సుమారు వందల ఎకరాల్లో కల్తీ విత్తనాల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారు. కోటగిరి మండలంలోని గ్రామంలో అధికారులు కల్తీ విత్తనాలకు రైతులు సాగుచేసిన వరి పంటను పరిశీలించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆ తర్వాత రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కానీ, అధికారులు కానీ కనీస చర్యలు తీసుకోవడం లేదు.

కల్తీ కంపెనీ డీలర్లపై కనీస చర్యలు శూన్యం..

రైతులకు కల్తీ విత్తనాలు విక్రయించిన ఆర్కే సీడ్స్ కంపెనీపై గ్రోమోర్ ఆ కంపెనీపై డీలర్‌పై నేటి వరకు వ్యవసాయ శాఖ అధికారులు కనీస చర్యలు తీసుకోలేదు. తమకు కల్తీ విత్తనాలు విక్రయించి ఆర్కే సీడ్స్ కంపెనీ, గ్రోమోర్ డీలర్ మోసం చేశారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటగిరి మండలం, బీర్కూరు మండలం చెందిన రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో బీర్కూర్ గ్రోమోర్ దుకాణంలో ఆర్కే సీడ్స్ విత్తనాల దుకాణంలో ఆ కంపెనీకి చెందిన రకం వరి నకిలీ విత్తనాలు కొనుగోలు చేశారు. నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించడంతో రెండున్నర నెలలకే వరి పంట ఈనింది. ఈనీన ఈ వరి పంట కంకి తాలుగా మారింది. ఈ రకం వరి పంట ఐదే నెలల 15 రోజులకు కోతకు రావాల్సి ఉండగా నాలుగు నెలలలోపే కోతకు వచ్చింది. ఆర్కే సీడ్స్ సాగు చేసి మోసపోయామని గ్రహించిన తాము గత మూడు నెలలుగా ఆర్కే సీడ్స్ డీలర్ చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న కనీసం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ. 30 నుంచి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాం.. తీవ్రంగా నష్టం పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

శాస్త్రవేత్తల నివేదిక ఎక్కడ..

వ్యవసాయదారులకు అండగా ఉండవలసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు సీడ్ కంపెనీ యాజమాన్యాలతో కుమ్మక్కై రైతులు నష్టపోయే విధంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. విత్తనాల్లో లోపమే లేదన్న శాస్త్రవేత్తలు మరి నష్టపరిహారం ఎలా ఎందుకు ఇచ్చారంటూ శాస్త్రవేత్తలను ప్రశ్నిస్తున్నారు. ఇదంతా చూస్తూ ఉంటే శాస్త్రవేత్తలు సీడ్ యాజమాన్యం కలిసి రైతులను నట్టేటా ముంచే విధంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ శాస్త్రవేత్తలపై చర్యలు తీసుకోవాలంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతుల ఒత్తిడి మేరకు శాస్త్రవేత్తలు కల్తీ వరి విత్తనాల పంటలను పరిశీలించారు. సాగు భూమిలో సమతుల్యత లేకపోవడం వలన పంట దిగుబడి రాలేక పోయి ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఇప్పటివరకు జరిగిన నష్టం ఏమిటో శాస్త్రవేత్తలు స్పష్టంగా తెలుపకపోవడంతో రైతులు శాస్త్రవేత్తలపై ఆస్థానం వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి శాస్త్రవేత్తలకు అధికారులకు ఉన్న చులకన భావం ఈ నిర్లక్ష్య వ్యవహారం చూస్తే అర్థమవుతుంది. శాస్త్రవేత్తలు తమ నివేదిక ఇస్తే రైతులు అవసరమైతే న్యాయపరంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు. తమకు ప్రభుత్వ పరంగా కనీసం సహకారం లభించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కల్తీ విత్తనాలు విక్రయించిన డీలర్‌పై కంపెనీపై కనీస చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటే ప్రభుత్వ వైఫల్యం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విత్తన సబ్సిడీ లేనట్లే!

- పచ్చి రొట్ట విత్తనాలకే పరిమితం
- మిగతా పంటల విత్తనాలపై చేతులెత్తేసిన సర్కార్
- రైతుల ఆశలపై నీళ్లు



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని సహకార సంఘంలో సబ్సిడీ విత్తనాలు రాక రైతులు ఫర్టిలైజర్ షాపుల్లో నాసిరకమైన విత్తనాలు కొనుగోలు చేసి దిగుబడి సరిగ్గా లేక ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఇవ్వకపోవడంతో ఎంతగానో నష్టపోతున్నారు మండలంలో ఎక్కువశాతం వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలే ఉన్నాయి. గతంలో ఉన్న ప్రభుత్వాలు సబ్సిడీ విత్తనాలు పంపిణీ మానేయడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదు.రాష్ట్ర సర్కారు వచ్చే సీజన్లోనూ విత్తనాలపై సబ్సిడీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. మూడేళ్లుగా ప్రభుత్వం విత్తనాలపై సబ్సిడీని ఎత్తేసింది. 2019 వరకు వరి, జొన్న, మక్క, సజ్జ వంటి ఆహార ధాన్యాలు, వేరుసెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, సోయా వంటి నూనె గింజలు, కంది, పెసర, మినుము వంటి పప్పుధాన్యాల విత్తనాలపై రైతులకు 33 శాతం సబ్సిడీ ఇచ్చేది. 2020 నుంచి విత్తనాలన్నింటిపైనా సర్కారు సబ్సిడీని ఎత్తివేసింది. రైతులకు మేలు రకం విత్తనాలను రాయితీపై అందివ్వకపోవడంతో నాణ్యమైన విత్తనాలు దొరక్క రైతులు ఇబ్బందిపడుతున్నారు. అవసరమైన విత్తనాలను సర్కారు సమకూర్చకపోవడంతో ఏటా విత్తనాల సమస్య ఏర్పడుతోంది.

విత్తనాలకు భారీ కొరత

వచ్చే వానాకాలం సీజన్లో కోటిన్నర ఎకరాల్లో పంటలు సాగు వేయాలని వ్యవసాయ శాఖ భావిస్తోంది. విత్తన ఏర్పాట్ల బాధ్యతను 57 శాతం వరకు రైతులు సొంతంగా తయారు చేసుకోవాల్సిందే అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మిగతా అవసరాలకు కూడా ప్రైవేటు విత్తన కంపెనీల వద్ద కొనుగోలు చేయాలని చెబుతుండడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. ప్రైవేటు కంపెనీల వద్ద రెట్టింపు ధరలతో విత్తనాలు కొని, అవి సరైన నాణ్యత లేక పంట దెబ్బతిని ఆగం అవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్కారు విత్తనాల బాధ్యత నుంచి తప్పుకోవడంతో కొన్ని విత్తనాలకు భారీగా కొరత ఏర్పడుతోంది. చాలా రకాల విత్తనాలు మార్కెట్లో తగినంత అందుబాటులో ఉండడం లేదు.

కేంద్రం సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాలకే పరిమితం..

పంట పొలాలను సారవంతం చేసేందుకు రైతులు వేసే పచ్చిరొట్ట (జనుము, జీలుగ, పిల్లిపెసర) విత్తనాలపై 65 శాతం సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం గత కొనేళ్లుగా అమలు చేస్తోంది. ఇదే పచ్చిరొట్ట విత్తనాలను వానాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. సేంద్రియ సాగు, నేల ఆరోగ్యం కాపాడేందుకు ఏటా మాదిరిగానే వచ్చే వానాకాలంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేయడానికి రూ.76.66 కోట్లు వెచ్చించాలని తీసుకున్న నిర్ణయంతో మిగతా విత్తనాలకు రాయితీ ఇవ్వబోమని ప్రభుత్వం పరోక్షంగా సంకేతం ఇచ్చినట్లు స్పష్టం అవుతోంది. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారైనా రాయితీకి విత్తనాలు ఆశతో ఉన్న రైతు తాజా నిర్ణయంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది.

ఐదేళ్లుగా సబ్సిడీ లేదు..



ప్రభుత్వం ద్వారా వచ్చే విత్తనాలు నాణ్యత కలిగి ఉంటాయి. కాబట్టి దిగుబడి ఎక్కువగా వస్తుంది అలాగే రైతులకు 30 శాతం సబ్సిడీ ఇవ్వడంతో రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. ఐదు సంవత్సరాల నుండి అయితే సబ్సిడీ విత్తనాలు రావడం లేదు.

- వ్యవసాయ అధికారి నదిముద్దీన్

పెట్టుబడి భారం అధికం అవుతుంది



గతంలో సబ్సిడీ విత్తనాలు వరి సోయా, శనగ బ్యాగులు వచ్చేవి. నాలుగైదు సంవత్సరాల నుండి సబ్సిడీ విత్తనాలు రాకపోవడంతో రైతులకు పెట్టుబడి భారం అధికంగా అవుతుంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రైతులని దృష్టిలో పెట్టుకొని సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేస్తే వ్యవసాయదారులకు ప్రభుత్వం ఎంతో కొంత ఆదుకుంటుంది. పభుత్వం నుంచి వచ్చే విత్తనాలు నాణ్యతతో కూడి ఉంటాయి. సరైన దిగుబడి వస్తుంది. సబ్సిడీ విత్తనాలను సప్లై చేసి ప్రభుత్వం రైతులని ఆదుకోవాలి.

- యువరైతు మల్లికార్జున్

యువకుడి అదృశ్యం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేశ్ పల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు అదృశ్యమైనట్టు ఎస్సై తిరుపతి శనివారం తెలిపారు. మున్నూరు జగదీష్ కేశ్‌పల్లిలోని తన ఇంటి నుండి గతనెల 31న సాయంత్రం ఇంట్లో నుండి బయటకి వెళ్లివస్తానని చెప్పి తిరిగి రాలేదు. కనిపించటం లేదని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ ఫోటో లోని వ్యక్తి ఆచూకీ తెలిస్తే 8712659853 నెంబర్‌కు తెలపాలని ఎస్సై తిరుపతి తెలిపారు.



ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి గ్రామ శివారులో ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి డబ్బులను, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. నడిపల్లి శివారులో కొందరు డబ్బులు పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నామన్నారు. పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి 2250 రూపాయలను, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని పలువురి సమక్షంలో విచారించి అదుపులోకి తీసుకుని కేసు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

అలుపెరుగని పోరాట ఫలితం

- సయ్యద్ షాహిద్ అలీ, మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

అనేక మంది త్యాగాలు చేసి అలుపెరుగని పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మండల కోఆప్షన్ సభ్యుడు, మైనారిటీ నాయకుడు సయ్యద్ షాహిద్ అలీ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. దీర్ఘకాలిక పోరాటాలు చేసి ప్రాణత్యాగాలు చేయటంతో సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునే భాద్యత అందరిపై ఉంది. నీళ్ళ, నిధులు, నియామకాల కోసం చేపట్టిన పోరాటానికి సార్థకత లభించాలి. తెలంగాణ ప్రాంత ప్రజల ఆత్మ గౌరవాన్ని గుర్తించిన సోనియా గాంధీ ప్రత్యేక చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం యువత, రైతులు, నిరుద్యోగులకు మేలు చేకూరేలా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పూర్తి నమ్మకం ఉంది.

ఉద్యాన పరిశ్రమకు ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-హాజీపూర్

తమ శాఖ ద్వారా ప్రభుత్వం ఉద్యాన పరిశ్రమలకు పలు ప్రోత్సహకాలను అందిస్తుందని జిల్లా ఉద్యాన అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. అందిస్తున్న రాయితీలను రైతులు ఉపయోగించు కోవడంతో పాటు అధిక ఆదాయం ఆర్జించే పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఉప ఉత్పత్తులు తయారు చేసుకుని గిట్టుబాటు ధర పొందాలన్నారు. జిల్లాలో ఎక్కువగా ఉద్యాన పంటలు మామిడి 16500 ఎకరాల విస్తీర్ణం, 3వేల ఎకరాల వరకు ఆయిల్ పామ్, 2వేల ఎకరాల్లో కాయగూరలు, జామ, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, తదితర పంటలు సాగవుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో 23 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తున్నాము. ఆధునిక సాగు పద్ధతుల్లో భాగంగా ఉద్యాన శాఖ షెడ్ నెట్, డ్రిప్, పందిర్ల ద్వారా రాయితీలు ఇస్తూ ఆధునిక సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

ఇ-పంట నమోదు తప్పనిసరి..

రైతుల పంటలకు ఇన్ పుట్ సబ్సిడీ రావాలన్నా ఇన్సూరెన్స్ పొందాలన్నా బ్యాంకుల నుంచి రుణాలు కావాలన్నా ఇలా ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి పొందాలన్నా ఇ-పంట నమోదు తప్పనిస చేయాలి. జిల్లాలో 85 శాతం మామిడి, ఆయిల్‌ఫామ్ తదితర దీర్ఘకాలిక పంటలు, 15 శాతం కూరగాయలు, పసుపు, బొప్పాయి, పూలు, పండ్ల పంటలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

అంతర్ పంటలతో ఉపయోగం..

రైతులు అదనపు ఆదాయం పొందుటకు, ఆయిల్ ఫామ్ తదితర పంటలలో కురాగాయలు, పసుపు, పత్తి వంటి పంటలను వేసుకోవచ్చు. ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక రాయితీలు వున్నాయని తెలిపారు. సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ అందిస్తున్నామని, 3 ఏండ్ల వరకు ఎలాంటి దిగుబడులు రావు కాబట్టి రైతులు అంతర పంటలు వేసుకోవాలి. మ్యాట్రిక్స్ కంపనీ వీటిని అందిస్తుందని అన్నారు. కాసిపేట మండలంలో సుమారు 20 ఎకరాల్లో ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి.